ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
3
బుధవారం 6 మార్చి 2024




బీసీ డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్,అచ్చెన్నాయుడు, యనమల, రవీంద్ర తదితరులు

పోటెత్తిన జనం

పెదకాకాని: టీడీపీ, జనసేన చేపట్టిన జయహో బీసీ సభకు జనం పోటెత్తారు. జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. హైవే నుంచి నాగార్జున రైల్వే హాల్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా జనసంద్రంగా మారింది. జాతీయ రహదారిపై కంతేరు అడ్డరోడ్డు నుంచి టోల్‌గేట్ వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో ప్రజలు హైవేపైనే వాహనాలు దిగి సభా ప్రాంగణం వద్దకు నడుచుకుంటూ వచ్చారు.

మంగళగిరి బీసీలకు హామీలు

జయహో బీసీ సభ వేదికగా చంద్రబాబును మంగళగిరి ప్రజల తరపున లోకేశ్ కొన్ని హామీలు అడిగారు. దీంతో చంద్రబాబు స్పందించి హామీ ఇచ్చారు. మంగళగిరిలో అటవీ భూముల్లో ఉండే ప్రతీ ఒక్కరికి పూర్తి హక్కులు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. పేదలకు 20 వేల టిడ్కో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. మంగళగిరి చేనేతకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా చేస్తామని, ఆదాయం పెంచుతా మన్నారు. టాటా సంస్థ భాగస్వామ్యంతో చేనేత శాల పెట్టి ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు, తాడేపల్లి పరిధిలో యూ-1 జోన్ ఎత్తేస్తామన్నారు.





బీసీల.. జయహో



జయహో.. బీసీ నినాదం మారుమోగింది. 153 కులాలతో 56 సాధికార కమిటీలు ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించిన అనంతరం రూపొందించిన టీడీపీ, జనసేన ఉమ్మడి బీసీ డిక్లరేషన్‌పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గుంటూరు సమీ పంలో మంగళవారం జరిగిన బీసీ డిక్లరేషన్ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది తరలి వచ్చారు. ఏపీఎస్‌ఆర్‌టీసీ బస్సులు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం అడ్డంకులు కల్పించినా ప్రైవేటు వాహ నాలు, తెలంగాణ ఆర్‌టీసీ బస్సుల ద్వారా లక్షలాదిగా ప్రజలు సభకు తరలి వచ్చారు. ఎండని ఏమాత్రం లెక్క చేయ లేదు. సభ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు ఉత్సాహాన్ని ప్రదర్శించారు. బీసీలను జగన్‌రెడ్డి ఊచకోత కోశాడని చంద్రబాబు, వైసీపీ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సూటీగా, స్పష్టంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. బీసీలపై జగన్ ప్రభు త్వం చేసిన హత్యాకాండలు గురించి నేతలు వివరిస్తున్నప్పుడు సభకు హాజరైన వారిలో పలువురు రగలిపోయారు.


ట్రాక్టర్‌పై తరలివచ్చిన మహిళలు

- వర్సిటీ ఎదుట జనసంద్రం
- రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన బీసీలు
- విజయవంతంగా బీసీ డిక్లరేషన్ సభ
- ఐక్యత చాటిన టీడీపీ - జనసేన శ్రేణులు

గుంటూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీ పరిసరాలు జయహో.. బీసీ నినాదం మారుమోగింది. బైబిల్ మిషన్ గ్రౌండ్ బీసీలతో నిండిపోయింది. సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీ- జనసేన కూటమి నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది వెనుకబడిన తరగతుల వర్గాలు తరలివచ్చాయి. బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు.. బ్యాక్‌బోన్ క్లాసెస్ అని నిరూపిస్తామని నేతలు స్పష్టం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీలపై జరిగిన దాడులను రెండు పార్టీల నేతలు తమ ప్రసంగాల్లో కళ్లకు కట్టారు. బీసీలను జగన్‌రెడ్డి ఊచకోత కోశాడని చంద్రబాబు అన్నారు. మాచర్లలో చంద్రయ్యని చంపే ముందు జై జగన్ అంటే వది లేస్తామన్నా జై టీడీపీ... జైచంద్రబాబు అనడంతో ఆయన్ని హతమార్చారన్నారు. ఇలాంటివి ఏ విధంగా మరిచిపోగలమన్నారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే టీడీపీ నాయకుడిని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి దారుణంగా చంపించాడని, అయినా ఆయనకు ఎమ్మెల్యే సీటు ఇచ్చారన్నారు. బీసీలంటే తన పల్లకీని మోసే బోయిలని జగన్ భావిస్తున్నాడన్నారు. జగన్ అధికారంలోకి వస్తూనే ఇసుక లేకుండా చేసి బీసీలను కోలుకోలేని దెబ్బ తీశాడని జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. వడ్డెరలకు పనులు లేకుండా చేసి వారికి జీవనోపాధి లేకుండా ఇబ్బంది పెట్టాడని చెప్పారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో నూ బీసీలకు పనులు దక్క కుండా తనకు చెందిన బడా సంస్థకు దక్కేలా చేసుకున్నాడన్నారు. ఇసుక, ఇతర గనులనూ కూడా సొంత మనుషులకు కట్ట బెట్టుకున్నాడన్నారు. అన్యాయం గురించి ప్రశ్నించినందుకు పలువురు బీసీలను హతమార్చారని వివరించారు. ఏ తప్పు చేయకపోయిన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి వారిని జైలులో పెట్టించాడని, అక్రమ కేసులు బనాయించాడని చెప్పారు. అలానే పదోతరగతి విద్యార్థి తన సోదరిని వేధిస్తున్నందుకు ప్రశ్నించాడని పెట్రోలు పోసి నిప్పంటించి తగలబెట్టి హత్య చేసిన తీరు దారుణమని లోకేశ్ తెలిపారు. బాధిత కుటుంబాలను తన తల్లి భువనేశ్వరి ఆదుకుంటున్నారని లోకేశ్ చెప్పినప్పుడు చప్పట్లు కొట్టి హర్షధ్వానాలు చేశారు.

తెలంగాణ నుంచి ప్రత్యేక బస్సుల్లో

ఏపీ ప్రభుత్వం జయహో బీసీ సభకు ఆర్టీసీ బస్సులను కేటాయించకపోవడంతో ప్రత్యామ్నాయంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసుకుని తిరువూరు తదితర నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలి వచ్చారు.



బీసీల వెన్ను విరిచిన సైకో

- 300 మంది హత్య.. 26 వేల మందిపై కేసులు
- జయహో బీసీ సభలో నారా లోకేశ్

మంగళగిరి సిటీ: 'బీసీలంటే బలహీన వర్గాలు కాదు.. బీసీ అంటే ఒక భరోసా, ఒక బాధ్యత, ఒక భవిష్యత్. ఎంతో మంది బీసీ యువకులకు రాజకీయ అవకాశమిచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే. ఆ తర్వాత అన్ని రంగాల్లో బీసీలను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమం కోసం చంద్రబాబు పాటుపడుతున్నారు. కానీ, సైకో జగన్ సీఎం అయ్యాక బీసీల వెన్నువిరిచి రాజకీయాలకు, రాజ్యాంగ బద్ధమైన పదవులకు బీసీలను దూరం చేస్తున్నారు..' అని జయహో బీసీ సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థల్లో పది శాతం రిజర్వేషన్లు తగ్గించి 16 వేల మంది బీసీలను పదవులకు దూరం చేశారన్నారు. బీసీలకు చెందిన 8 వేల ఎకరాల ఎసైన్డు భూములను వెనక్కి తీసుకున్న పార్టీ వైసీపీ అన్నారు. ఆదరణ పథకాన్ని రద్దు చేయడంతోపాటు రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నేతలు ఏ కార్పొరేషన్‌కు కూడా కనీసం ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. ఛైర్మన్లు కూర్చోడానికి కుర్చీలు కూడా లేవని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చాక 300 మంది బీసీలను పొట్టన పెట్టుకున్నారన్నారు. 26 వేల మందిపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపిందన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎంపీ సింగరి సంజీవ్‌కుమార్, పార్థసారధి మాటలను బట్టి వైసీపీలో బీసీల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని తెలిపారు. చేనేతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, ఆ ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. 53 వేల మెజార్టీతో గెలిచి మంగళగిరి సీటును అప్పగిస్తానని ఈ సందర్భంగా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

ముందుకొచ్చిన లోకేశ్

బీసీ డిక్లరేషన్ సభని రాష్ట్రంలో ఎక్కడ నిర్వహించాలా అని అంత తర్జనభర్జన పడుతున్న సమయంలో మంగళగిరి టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ ముందుకొచ్చి తన నియోజకవర్గం మంగళగిరి వద్ద సభ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తక్కువ సమయం అయినా శరవేగంగా ఏర్పాట్లు చేయించారు. భారీ ఏర్పాట్లతో పాటు సభను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే సభకు వివిధ జిల్లాల నుంచి బీసీలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

డిక్లరేషన్‌పై.. హర్షధ్వానాలు

జయహో... బీసీ బహిరంగ సభలో విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన 10 హామీలపై బీసీల నుంచి విశేష స్పందన లభిస్తోన్నది. బీసీలలో అందరికీ మేలు కలిగేలా ఎంతో కసరత్తు చేసి రూపొందించిన డిక్లరేషన్‌పై ఆ వర్గాల నుంచి హర్షధ్వానాలు వ్యక్తమౌతోన్నాయి. చేతివృత్తులు, విద్యార్థులకు ఎంతో భరోసని కల్పిస్తోన్నది. పారిశ్రామిక ప్రోత్సాహకాల వల్ల కొత్త పరిశ్రమలు ఏర్పాటై ఉపాధి అవకాశాలు పుష్కలంగా అందుబాటులోకి వస్తాయని పలువురు విశ్లేషిస్తున్నారు. గత ఎన్నికల్లో బీసీలు చాలామంది వైసీపీకి అండగా నిలవడంతో ఆ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకొన్నది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను అణగదొక్కడం, దాడుల తో ఆ వర్గాలు ఇప్పటికే వైసీపీకి దూరమయ్యాయి. తాజాగా మంగళ వారం టీడీపీ - జనసేన కూటమి ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో వైసీపీకి ఆయా వర్గాలు పూర్తిగా దూరమయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది. బీసీ డిక్లరేషన్‌లో తొలి హామీ 50 సంవత్సరాలకే పింఛన్ అమలు. అంతేకాకుండా నెలకు రూ.4 వేలకు పెంపు. దీని వల్ల లక్షలాది మంది బీసీలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుంది. అభద్రతాభావంలో ఉన్న బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్న హామీ కొండంత భరోసాని కల్పిస్తోన్నది. బీసీ సబ్‌ప్లాన్ ద్వారా 5 ఏళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చంద్రబాబు ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ని వైసీపీ ప్రభుత్వం 34 నుంచి 24 శాతానికి తగ్గించింది. దీని వలన 16,800 మంది పదవులకు దూరమయ్యారు. తాము అధికారంలోకి వచ్చా 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని డిక్లరేషన్‌లో పొందుపరిచారు. చట్టసభల్లోనూ బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. తక్కువ జనాభాతో ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ల పేరిట జగన్ అవమానించగా జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు. ఆదరణ లాంటి 30 పథకాలు పునరుద్ధరించి రూ.5 వేల కోట్ల విడుదల. మండల/నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్‌షెడ్‌లు, ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, పారిశ్రామిక ప్రోత్సాహకాలను పునరుద్ధరిస్తామన్నారు. చట్టబద్ధంగా కులగణన నిర్వహించి బీసీలకు దక్కాల్సిన నిధులు కేటాయిస్తామన్నారు. చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్ధరణ. పెళ్లి కానుక రూ. 50 వేల నుంచి లక్షకు పెంచుతామన్నారు. శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించి తరచుగా దరఖాస్తు చేసుకునే పరిస్థితి లేకుండా చూస్తామన్నారు. విద్యా పథకాలన్నీ బీసీలకు పునరుద్ధరించేందుకు చంద్రబాబు హామీ ఇచ్చారు. స్టడీ సర్కిల్, విద్యోన్నతి పథకాల పునరుద్ధరణ ద్వారా బీసీ విద్యార్థులు త్వరితగతిన ఉద్యోగాలు పొందేలా చేస్తామన్నారు. బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పారు.




హాజరైన బీసీ నాయకులు

భక్తిశ్రద్ధలతో.. నగరోత్సవం

వేటపాలెం(చీరాల), మార్చి 5: మండలంలోని పందిళ్లపల్లిలో శ్రీశైల మల్లన్న తలపాగా నగరోత్సవం మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో వేంచేసిన శ్రీగంగా భ్రమరాంబ సమేత పునుగు రామలింగేశ్వరస్వామి ఆలయంలో గత 40 రోజులుగా శివదీక్షలో ఉన్న మాలధారులు నియమ, నిష్టలతో చేతిమగ్గంపై మల్లన్న తలపాగా వస్త్రాన్ని తయారుచేశారు. ఈనేపథ్యంలో దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనోబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భక్తులు, శివస్వాములు నగరోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ దేవాంగపురి పంచాయతీ హస్తినాపురానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు కుమారుడు వెంకటసుబ్బారావు ఆశీస్సులతో మల్లన్న తలపాగాను తయారు చేసినట్లు తెలిపారు. నగరోత్సవంలో కర్రసాము, కోలాటం, చౌడేశ్వరి అమ్మవారి దండకం పారాయణం తదితరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూజా కార్యక్రమాల అనంతరం పెద్దసంఖ్యలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాంగ ప్రముఖులు సత్రం మల్లేశ్వరరావు, బీరక సురేంద్ర, జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, డాక్టర్ సజ్జా హేమలత, గుత్తి విశ్వేశ్వరరావు, బండ్ల బాబు, రాహుల్, అరుణ్‌బాబు, శ్రీనివాసరావు, బ్రహ్మం, పద్మజ, నందనరావు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.


శ్రీశైల మల్లన్న తలపాగా ఊరేగింపులో శివస్వాములు, భక్తులు


పరీక్షా కేంద్రంలో పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

బాపట్ల, మార్చి 5: ఇంటర్మీడియట్ పరీక్షల్లో అవాంతరాలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. 368మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా ఐదుగురు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియేట్ బోర్డు ఆర్‌ఐవో యర్రయ్య, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

The Anant Fellowship 2024-25

Description: The Anant Fellowship 2024-25 is an opportunity offered by Anant National University (India's First DesignX University) for undergraduate degree holders in any discipline. This global, year-long postgraduate programme prepares and empowers individuals to become solutionaries who can design, build, and preserve equitable built environments.

SCHOLARSHIP ALERT

Eligibility: Open for undergraduate degree holders in any discipline who demonstrate a commitment to improving the built environment. Applicants must possess a strong academic record and extracurricular achievements.
Prizes & Rewards: Up to 100% of the tuition fee and other benefits. **Last Date to Apply:** 31-07-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/TAFM1

British Council Scholarship for Women in STEM 2024

Description: British Council Scholarship for Women in STEM 2024 is an opportunity offered by the British Council in partnership with UK universities for females pursuing postgraduate degrees in Science, Technology, Engineering, and Mathematics (STEM) fields at selective universities in the UK.
Eligibility: * Open for females from a specific country participating in the program.
* Applicants must hold a bachelor's degree in STEM subject and have secured admission to a pre-selected postgraduate program at a participating UK university.
* Applicants must demonstrate a need for financial support/socio-economic need.
* Applicants must meet the English language proficiency requirements for postgraduate study in the UK.
Prizes & Rewards: Full tuition fees, living stipend and other benefits. **Last Date to Apply:** 30-04-2024
Application mode: Online applications only
Short Url:www.b4s.in/aj/BCSM1

Teach for India Fellowship 2024

Description: Teach for India Fellowship 2024 is an opportunity offered by Teach For India (a non-profit organisation) to young graduates from universities and workplaces to serve as full-time teachers for children belonging to underserved communities. Under this fellowship, the selected fellows will explore the leadership knowledge, skills, and mindset required in the movement for educational equity.
Eligibility: Open for Indian citizens or Overseas Citizens of India (OCI) who have completed graduation by June/July 2024. Applicants must be applying for the first time for the 2024 Fellowship cohort (since July 2023).
Prizes & Rewards: A monthly stipend of ?23,040 and other benefits. **Last Date to Apply:** 17-03-2024
Application mode: Online applications only
Short Url:www.b4s.in/aj/
TFIF2

buddy4study.com

దిక్సూచి DIKSUCHI

భోపాల్‌లోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(స్పా)- ఫుల్ టైం పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. సీడ్ వ్యాలిడ్ స్కోర్, సీసీఎంటీ(గేట్ స్కోర్), డైరెక్ట్ అడ్మిషన్ కేటగిరీల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తారు. నిర్దేశించిన ప్రకారం సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాయాల్సి ఉంటుంది. అభ్యర్థులు గరిష్ఠంగా రెండు ప్రోగ్రామ్‌లకు అప్లయ్ చేసుకోవచ్చు. సీడ్ 2024/గేట్ 2024 స్కోర్ ఉన్నవారికి ఇన్‌స్టిట్యూట్ పీజీ స్కాలర్‌షిప్ లభిస్తుంది.

భోపాల్ 'స్పా'లో పీజీ

పీజీ ప్రోగ్రామ్‌లు

- మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(కన్జర్వేషన్/ల్యాండ్‌స్కేప్/అర్బన్ డిజైన్)
- మాస్టర్ ఆఫ్ కన్జర్వేషన్
- మాస్టర్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ డిజైన్
- మాస్టర్ ఆఫ్ ప్లానింగ్(అర్బన్ అండ్ రీజనల్ ప్లానింగ్/ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్/ ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్)
- మాస్టర్ ఆఫ్ డిజైన్



అర్హత వివరాలు

- బీఆర్క్/బీప్లాన్/(బీఈ/ బీటెక్)(సివిల్ ఇంజనీరింగ్) పూర్తిచేసినవారు అన్ని ప్రోగ్రామ్‌లకూ దరఖాస్తు చేసుకోవచ్చు. మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(ల్యాండ్‌స్కేప్), మాస్టర్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ డిజైన్ ప్రోగ్రామ్‌లకు (బీఎస్సీ+ఎమ్మెస్సీ)(హార్టికల్చర్/అగ్రికల్చర్/ఫారెస్ట్రీ/ఎకాలజీ/బోటనీ/జువాలజీ/జియాలజీ/జియోమార్ఫాలజీ); మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(కన్జర్వేషన్), మాస్టర్ ఆఫ్ కన్జర్వేషన్ ప్రోగ్రామ్‌లకు ఎంఏ(హిస్టరీ/కల్చరల్ స్టడీస్/హెరిటేజ్ స్టడీస్/ఆంత్రోపాలజీ) /(ఎంఏ/ఎమ్మెస్సీ/పీజీ డిప్లొమా)(మ్యూజియాలజీ/ఆర్కి. యాలజీ)/అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ డిగ్రీ(లా-హెరిటేజ్ లా); మాస్టర్ ఆఫ్ ప్లానింగ్‌లో అర్బన్ అండ్ రీజనల్ ప్లానింగ్ స్పెషలైజేషన్‌కు (ఎంఏ/ ఎమ్మెస్సీ) (జాగ్రఫీ/ ఎకనామిక్స్)/ఎంఏ సోషియాలజీ, ఎన్విరాన్‌మెంట్ ప్లానింగ్ స్పెష లైజేషన్‌కు (ఎంఏ/ఎమ్మెస్సీ) (జాగ్రఫీ/ఎకనామిక్స్/ సోషియాలజీ)/ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ఇంటిగ్రేటెడ్ డిగ్రీ(లా-ఎన్విరాన్‌మెంటల్ లా/జనరల్ లా); ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు (ఎంఏ/ఎమ్మెస్సీ)(జాగ్రఫీ/ఎకనామిక్స్)/ఎమ్మెస్సీ(స్టాటిస్టిక్స్/ఆపరేషన్స్ రీసెర్చ్/ఎకనామెట్రిక్స్) ఉత్తీర్ణులు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. ఎండిజైన్ ప్రోగ్రామ్‌నకు బీడిజైన్ పూర్తిచేసినవారు, బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (విజువల్ కమ్యూనికేషన్) ఉత్తీర్ణతతోపాటు ఏడాది అనుభవం ఉన్నవారు, మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్(విజువల్ కమ్యూనికేషన్) ఉత్తీర్ణులు కూడా అర్హులే.
- డిగ్రీ స్థాయిలో ప్రథమ శ్రేణి మార్కులు తప్పనిసరి.

- దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 1
- ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ: మే 15న
- వెబ్‌సైట్: www.spabhopal.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/fRWCDmbలో చదవండి.

ఐఐటీ తిరుపతి

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండు నెలలు. ఇది మే 15 నుంచి ప్రారంభమౌతుంది. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తారు.

విభాగాలు

- కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్

అర్హత

గుర్తింపు పొందిన కళాశాల నుంచి బీఈ/బీటెక్/ బీఎస్సీ/ఎమ్మెస్సీ/బీఏ/ఎంఏ ప్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

స్టయిపెండ్

ప్రతి విభాగంలో మొదటి అయిదు స్థానాల్లో ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు రూ.5,000 స్టయిపెండ్ ఇస్తారు.

- దరఖాస్తు ఫీజు లేదు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 31
- సమ్మర్ ఇంటర్న్‌షిప్ 2024: మే 15 నుంచి జూలై 14 వరకు
- ఈ-మెయిల్: research@iittp.ac.in
- వెబ్‌సైట్: www.iittp.ac.in

సమ్మర్ ఇంటర్న్‌షిప్

విశాఖ ఐఐపీఈ

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(ఐఐపీఈ)- సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 2024లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి ఎనిమిది వారాలు. ఈ ప్రోగ్రామ్ మే 6 నుంచి ప్రారంభమౌతుంది. ఇందులో భాగంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమెటిక్స్ విభాగాల్లో రీసెర్చ్ వర్క్‌కు సంబంధించి అవగాహన కల్పిస్తారు. లైబ్రరీ, స్పోర్ట్స్, కంప్యూటర్ సెంటర్, ఇంటర్నెట్ తదితర సౌకర్యాలు కల్పిస్తారు. నిబంధనల ప్రకారం ప్రోగ్రామ్ పూర్తిచేసినవారికి సర్టిఫికెట్‌లు ప్రదానం చేస్తారు.

'ఫండింగ్ ఫ్రం ఎస్ఐపీ' కింద వర్క్ చేసినవారికి, సంస్థలో ప్రాజెక్ట్ వర్క్ చేసినవారికి ఇంటర్న్‌షిప్ పూర్తయ్యాక నిబంధనల ప్రకారం రూ.10,000ల స్టయిపెండ్ ఇస్తారు.

విభాగాలు: బయోసైన్సెస్/బయోటెక్నాలజీ/బయోఇన్ఫర్మాటిక్స్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎర్త్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, పెట్రోలియం ఇంజనీరింగ్

అర్హత: ప్రస్తుతం బీఈ/బీటెక్ ఆరో సెమిస్టర్, ఎంఎస్/ఎమ్మెస్సీ/ఎంటెక్ రెండో సెమిస్టర్, ఎంటెక్ డ్యూయెల్ డిగ్రీ ఎనిమిదో సెమిస్టర్, ఎమ్మెస్సీ డ్యూయెల్ డిగ్రీ ఎనిమిదో సెమిస్టర్ చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. బ్యాక్‌లాగ్స్ ఉన్న అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు. పదోతరగతి, ఇంటర్ స్థాయుల్లో కనీసం 65 శాతం మార్కులు ఉండాలి. ఐఐటీలు, ఐసర్‌లు, నైసర్, ఐఐఈఎస్‌టీ, ఐఐఎస్సీ, సీఎఫ్‌టీఐ, నిట్ సంస్థల అభ్యర్థులకు డిగ్రీ స్థాయిలో కనీసం 7.5 సీజీపీఏ ఉండాలి. ఇతర కళాశాలల్లో చదివే అభ్యర్థులకు కనీసం 8.5 సీజీపీఏ ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్, రీసెర్చ్ అనుభవం, అవార్డులు, ప్రపోజ్డ్ వర్క్, రికమండేషన్ లెటర్స్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.



- దరఖాస్తు ఫీజు: రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 25
- ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల: ఏప్రిల్ 8న
- వెబ్‌సైట్: www.iipe.ac.in



ఒక రోజు పర్యటన నిమిత్తం సోమవారం సాయంత్రం చెన్నై వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీతో సీనియర్ నటి, నృత్య కళాకారిణి వైజయంతి మాల భేటీ అయ్యారు. ఈ విషయాన్ని తన ఎక్స్ ఖాతాలో పొందుపరుస్తూ వైజయంతి మాల భారతీయ చలనచిత్రసీమకు అందించిన సేవలు అజరామరం అని, ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి అత్యున్నతమైన పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించిందని ప్రధాని మోది పేర్కొన్నారు.

పోలీస్ కథల్లో విభిన్నం భీమ



'భీమ' కమర్షియల్ ప్యాక్డ్ మూవీ. నా పాత్రలో ప్రేమ, ఎమోషన్స్, రొమాన్స్.. ఇలా అన్ని అంశాలూ ఉంటాయి. సినిమా చూసి బయటకు వచ్చిన తర్వాత నా పాత్ర ప్రేక్షకుడి మనసులో నిలిచిపోతుందనే నమ్మకం ఉంది. ఈ కథలోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ను దర్శకుడు హర్ష చాలా అద్భుతంగా చూపించారు. ప్రతి యాక్షన్ సీన్‌లో ఎమోషన్ ఉంది. అది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు హీరో గోపీచంద్. ఆయన హీరోగా నటించిన 'భీమ' చిత్రం ఈనెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలు పంచుకున్నారు.

● 'భీమ' జర్నీ ఎలా మొదలైందో చెబుతూ 'ఈ చిత్ర సహనిర్మాత శ్రీధర్ కొవిడ్ సమయంలో దర్శకుడు హర్షను పరిచయం చేశారు. ఆయన ఒక కథ చెప్పారు కానీ అలాంటి సమయంలో వద్దనిపించింది. అందుకే పోలీసుకి సంబంధించి ఏదైనా విభిన్నమైన కథ ఉంటే చెప్పమన్నా. ఎనిమిది నెలలు గ్యాప్ తీసుకుని ఈ కథ చెప్పారు. హీరో పాత్ర పేరు భీమ. ఈ కథకు అదే పేరు యాప్ట్ కనుక టైటిల్‌గా నిర్ణయించాం. భీమ క్యారెక్టరైజేషన్ నచ్చి అంగీకరించా' అన్నారు.'

● తమ సినిమాకీ, 'అఖండ' చిత్రానికీ పోలికలు లేవని అని స్పష్టం చేశారు. 'అఘోరాలు, కలర్ ప్యాటర్న్, మ్యూజిక్ వల్ల అలా అనిపించి ఉండవచ్చు. కానీ 'భీమ' పూర్తిగా డిఫరెంట్ స్టోరీ. అయినా 'అఖండ'తో పోలిస్తే మంచిదేగా' అని నవ్వేశారు గోపీచంద్.

● తన కొత్త సినిమాల గురించి చెబుతూ 'శ్రీను వైట్ల దర్శకత్వంలో చేస్తున్న సినిమా 30 శాతం పూర్తయింది. ప్రసాద్‌గారితో ఒక సినిమా ఉంటుంది. అలాగే యూవీ క్రియేషన్స్‌లో చేయబోయే చిత్రానికి కథ తయారవుతోంది' అన్నారు గోపీచంద్.

కంటెంట్ ఉంటే ఆదరణ ఉంటుంది

చదలవాడ శ్రీనివాసరావు



'కంటెంట్ ఉంటే ఏ సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు. నేను అందించిన 'బిచ్చగాడు' చిత్రంతో అది మరో సారి రుజువైంది. అందుకే ప్రజలకు మనసుకి హత్తుకొనే విధంగా, వాస్తవానికి దగ్గరగా 'రికార్డ్ బ్రేక్' చిత్రాన్ని తీశాను. కథ మీద నమ్మకంతో చాలా డబ్బు ఖర్చు పెట్టి తీసిన ఈ సినిమా ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది' అన్నారు సీనియర్ నిర్మాత శ్రీనివాసరావు. 'హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామయ్య' చిత్రం తర్వాత ఆయన మళ్లీ దర్శకత్వం వహించిన 'రికార్డ్ బ్రేక్' చిత్రం ఈ నెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 'ట్రైలర్ రిలీజ్ అయినప్పుడు ఎటువంటి రెస్పాన్స్ వచ్చిందో ఈ సినిమాను అందరికీ చూపించినప్పుడు అదే స్పందన వచ్చింది. ప్రీవ్యూ సమయంలో సినీ ప్రముఖులు ఇచ్చిన సూచనల మేరకు సినిమాను కొంత ట్రిమ్ చేశాం. దీని వల్ల సినిమాకు మరింత అందం వచ్చింది. ఈ సినిమాకు 'రికార్డ్ బ్రేక్ టైటిల్ యాప్ట్ అని అందరూ చెబుతున్నారు' అని ఆయన అన్నారు. 'ప్రస్తుతం ఉన్న హీరోలలో ఇటువంటి భారీ కాయం ఉన్న వారెవరూ లేరు. అందుకే కొత్త వారిని ఎన్నుకొని ఈ సినిమా తీశాం. సినిమాకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టాం. అలాగే విజువల్ ఎఫెక్ట్స్ విషయంలోనూ రాజీ పడలేదు' అని చెప్పారు శ్రీనివాసరావు. 'హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామయ్య ' చిత్రం కొన్ని కేంద్రాల్లో బాగా ఆడినా , అప్పుడు వచ్చిన పెద్ద సినిమాలతో పోటీ పడలేకపోయింది. 'రికార్డ్ బ్రేక్ చిత్రం మాత్రం కచ్చితంగా అందరినీ అలరిస్తుంది. మంచి సినిమాగా నిలుస్తుంది. 'బిచ్చగాడు' చిత్రంలో హీరో తల్లి కోసం కష్టపడతాడు. 'రికార్డ్ బ్రేక్‌'లో బిడ్డల కోసం తల్లి ఏం చేసింది అని చెబుతున్నాం. పతాక సన్నివేశాలు అందరినీ ఆకట్టుకుంటాయి' అని చెప్పారాయన. 'నాకు ఎక్కువ థియేటర్లు అందుబాటులో ఉన్నా 'బిచ్చగాడు' సినిమాలా మొదట కొన్ని థియేటర్లలోనే విడుదల చేస్తున్నాం. ప్రేక్షకుల స్పందనను బట్టి థియేటర్ల సంఖ్య పెంచుతాం' అని చెప్పారు శ్రీనివాసరావు. 'రికార్డ్‌బ్రేక్ చిత్రాన్ని చూసి ప్రేక్షకులు తనకు పాస్ మార్కులు వేస్తే హాలీవుడ్ స్థాయిలో ఓ భారీ బడ్జెట్ చిత్రాన్ని అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో తీస్తానని చదలవాడ శ్రీనివాసరావు ప్రకటించారు.

శరవేగంగా.. లగ్గం!



'భీమదేవరపల్లి బ్రాంచి' ఫేం రమేశ్ చెప్పాల దర్శకత్వంలో చిత్రీకరణ జరుపుకొంటోన్న చిత్రం 'లగ్గం'. సాయి రోనక్, ప్రగ్యా నగ్రా హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, రోహిణి, ఎల్ బి శ్రీరామ్, సప్తగిరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. మంగళవారం, ఈ చిత్ర బృందం మీడియాతో ముచ్చటించింది. పెళ్లి కాన్సెప్ట్‌తో వచ్చిన సినిమాలన్నింటి కంటే ప్రత్యేకంగా ఈ చిత్రం ఉండబోతోందని నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. తెలంగాణ పెళ్లిని కన్నుల విందుగా తెరకెక్కించామని, ప్రతీ ఒక్కరూ ఈ చిత్రం చూసి ఇందులోని సన్నివేశాల గురించి గొప్పగా మాట్లాడుకుంటారని ఈ చిత్ర దర్శకుడు రమేశ్ తెలిపారు. ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుందని..కొన్ని తరాలు గుర్తుంచుకునేలా ఉంటుందని నిర్మాత విశ్వాసం వ్యక్తం చేశారు.

వార్-2లో ఎన్టీఆర్ పాత్రపై క్లారిటీ..!



'ఆర్ఆర్ఆర్'తో పాన్‌ఇండియా స్టార్‌గా ఎదిగారు జూనియర్ ఎన్టీఆర్. ప్రస్తుతం ఆయన వరుస పాన్‌ఇండియా ప్రాజెక్టులతో దూసుకుపోతున్నారు. దేవర చిత్రం సెట్స్‌పై ఉండగానే బాలీవుడ్ చిత్రం వార్-2కు సైన్ చేశారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో ఆయన నటిస్తున్నారనే అధికారక ప్రకటన కొన్నాళ్ల క్రితమే వెలువడింది. తాజాగా, ఈ చిత్రంలో ఎన్టీఆర్ పోషించే పాత్రపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఇందులో భారతీయ రా ఏజెంట్‌గా ఎన్టీఆర్ నటిస్తున్నారని నిర్మాత ఆదిత్య చోప్రా వెల్లడించారు. అంతేకాక ఎన్టీఆర్ అభిమానులు పండుగ చేసుకునేలా మరో తీపి కబురును కూడా నిర్మాత ఆదిత్య చోప్రా అందించారు. ఎన్టీఆర్ పాత్ర కేవలం ఈ సినిమాకు మాత్రమే పరిమితం కాలేదని..ఆ పాత్రను కొనసాగిస్తూ ఈ స్పై యూనివర్స్‌లోనే మరో ప్రత్యేక చిత్రాన్ని తీర్చిదిద్దే ఆలోచన ఉందని అన్నారు. ఈ స్పై యూనివర్స్ ఫ్రాంచైజీలో తెరకెక్కే మరిన్ని చిత్రాల్లో ఎన్టీఆర్ అతిథిగా మెరవనున్నారు అని నిర్మాత ప్రకటించారు. కాగా, ఈ సినిమాలో హృతిక్ రోషన్‌తో కలిసి ఎన్టీఆర్ నటించనున్నారు. 'బ్రహ్మాస్త్ర' ఫేం అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకుడు. వచ్చే ఏడాది ఆగస్టులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయ్యటానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.

గామి.. కొత్త ప్రయత్నం

దర్శకుడు విద్యాధర్



విశ్వక్‌సేన్, చాందినీ చౌదరి జంటగా నటించిన 'గామి' చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు విద్యాధర్ కాగిత మంగళవారం మీడియాతో మాట్లాడుతూ 'హిమాలయ పర్వతాలు, మంచు శిఖరాలు, అక్కడికి ప్రయాణించడం అంటే నాకు ఇష్టం. అలాగే విఠలాచార్యగారి జానపద చిత్రాలు అంటే అభిమానం. ఇవన్నీ కలసి ఓ ఆలోచనగా మారి, కథారూపం ఏర్పడ్డాయి. క్రౌడ్ ఫండ్ కోసం ఒక పిచ్ వీడియో తయారు చేశాం. దాని ద్వారా వచ్చిన డబ్బుతో చిత్ర నిర్మాణం ప్రారంభించాం. మా సినిమా గ్లింప్స్ చూసి యూవీ క్రియేషన్స్ వారు సపోర్ట్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. హీరో విశ్వక్‌సేన్‌కు అప్పుడు సినిమాలు లేవు. ఆడిషన్స్ చేసి ఎంపిక చేశాం. చాలా ఓపెన్ మైండ్‌తో తను ఈ ప్రాజెక్ట్‌లో బాగా ఇన్‌వాల్వ్ అయ్యారు.' అని చెప్పారు. యూవీ క్రియేషన్స్ వారు ప్రాజెక్ట్‌లో ఇన్‌వాల్వ్ అయిన తర్వాత ఫైనాన్షియల్ ఫ్రీడమ్ వచ్చింది. బిగ్గర్ స్కేల్‌లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవడానికి వారు అవకాశం ఇచ్చారు' అని తెలిపారు.

రెండు కుటుంబాల మధ్య జరిగే కథ



రవితేజ నున్నా, నేహా జురెల్ జంటగా నటించిన 'రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి' చిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈ సినిమాతో సత్యరాజ్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విడుదల సందర్భంగా రవితేజ, సత్యరాజ్ మంగళవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఇది కులాల నేపథ్యంలో తీసిన సినిమా కాదని, రెండు కుటుంబాల మధ్య జరిగే ఇంటెన్స్ స్టోరీ అని దర్శకుడు సత్యరాజ్ చెప్పారు. సినిమా కథ కొత్తగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా అయినా ఇదొక క్రైమ్ థ్రిల్లర్ అని ఆయన చెప్పారు. 'ఒక చిన్న సినిమాగా ప్రారంభించాం. పది రోజుల వర్క్ పూర్తయిన తర్వాత ఎవరిదైనా సపోర్ట్ లభిస్తే బాగుంటుందనిపించింది. అలా ముత్యాల రామదాసుగారిని సంప్రదించాం. ఆయన వచ్చాక సినిమా స్వరూపమే మారిపోయింది' అని ఆయన చెప్పారు. నటనలో ప్రత్యేకంగా శిక్షణ ఏమీ తీసుకోలేదని, దర్శకుడి సలహాలు పాటిస్తూ నటించానని హీరో రవితేజ నున్నా చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/1VElzLm లో చదవండి.


బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

స్వప్రయోజనాల కోసమే మూడు ముక్కలాట

● 1540వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్లూరు, మార్చి5: వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1540వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ మూడు రాజధానులు పాలకుల సొంత ప్రయోజనాల కోసం చేసుకున్న ఏర్పాటన్నారు. అమరావతే ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని కోసం భూములివ్వటం నేరమన్నట్టు సీఎం జగన్‌రెడ్డి ఐదేళ్ల నుంచి నానా రకాలుగా తమను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రం వైసీపీ పాలకులన్నారు. వారిని ఇంటికి పంపితేనే ప్రజలంతా బాగుంటారన్నారు. విభజన హామీలను నెరవేర్చమని ఒక్క రోజైనా సీఎం జగన్‌రెడ్డి కేంద్రాన్ని అడిగారా.. అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రత్యేక హోదా తెస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి మాట తప్పాడన్నారు. పోలవరం పూర్తి లేదు.. అమరావతి అభివృద్ధి లేదు.. పరిశ్రమలు పెట్టుబడులు లేవు.. యువతకు ఉద్యోగాలు లేవు.. రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. న్యాయం అడిగితే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అమరావతిని అభివృద్ధి చేయమన్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

మేలు రకాల చేపలతో అధిక దిగుబడులు

● శాస్త్రవేత్త రమేష్ రాథోడ్

అమృతలూరు, మార్చి5: మేలు రకాల చేపలతో అధిక దిగుబడులు, లాభాలు సాధించవచ్చునని ఐసీఏఆర్- సీఐఎఫ్ఏ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కూచిపూడిలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆక్వా కల్చరల్ ఫిషనరీస్ రీసెర్చ్ సెంటర్ విజయవాడ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు కిసాన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘాలకు, రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సభలో డాక్టర్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ కూచిపూడి నాణ్యమైన చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రంగా ఉందన్నారు. శాస్త్రవేత అజిత్ చౌదరి మాట్లాడుతూ రంగు చేపల పెంపకం, బ్రీడింగ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. మత్స్యశాఖ ఏడీఏ సైదా మాట్లాడుతూ ఆక్వా రైతులకు ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరి అన్నారు. పశు సంవర్ధక శాఖ ఏడీఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పశువుల బీమా తప్పక చేయించాలన్నారు. కార్యక్రమంలో కూచిపూడి ఎఫ్‌డీవో మహిజ వ్యవసాయశాఖ అధికారి లోకేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్త రమేష్ రాథోడ్ తదితరులు

● 8న కోటప్పకొండ తిరునాళ్ల
● విస్తృత ఏర్పాట్లుచేస్తున్న అధికారులు
● ఉచిత, శీఘ్ర, ప్రత్యేక దర్శనాలకు క్యూలైన్‌లు

తిరునాళ్లకు.. సంసిద్ధం

కోటప్పకొండ(నరసరావుపేట), మార్చి5: మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి సన్నిధిలో ఈనెల 8న తిరునాళ్ళకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశప్రసిద్ధి చెందిన ఈ తిరునాళ్ళకు లక్షలాదిగా భక్తులు తరలిరానున్నారు. స్వామివారి దర్శనం కోసం ఉచిత, శీఘ్ర, ప్రత్యేక దర్శన క్యూలైన్‌లు, వీఐపీలు, ప్రోటోకాల్ వీఐపీల కోసం క్యూలైన్లు వేర్వేరుగా ఏర్పాటు చేస్తున్నారు. క్యూలైన్లకు తాటాకు పందిళ్ళను నిర్మించారు. రెండు లక్షల లడ్లు, 80వేల అరిసె ప్రసాదాన్ని తయారు చేస్తున్నారు. తిరునాళ్ళ రోజున నరసరావుపేట, చిలకలూరిపేట డిపోల నుంచి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను కొండకు నడపనున్నారు. ఇందుకోసం చిలకలూరిపేట రోడ్డులో ఘాట్‌రోడ్డు పక్కన తాత్కాలిక బస్టాండ్‌లను ఆర్టీసీ సిద్ధంచేస్తోంది. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణపనులను, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో కొండ ప్రాంతం వద్ద ఫ్లడ్ లైట్లు ఏర్పాటుచేస్తున్నారు. విద్యుత్‌శాఖ ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్లను, జనరేటర్లను ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్య లు తీసుకుంటోంది. భక్తులు తలనీలాలు సమర్పించేందుకు కొండ దిగువన ఏర్పాట్లుచేస్తున్నారు. దేవస్థానం వద్ద ఏర్పాట్లను ఈవో జి.శ్రీనివాస రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. భక్తులు పర్యాటకకేంద్రాన్ని సందర్శించేలా అటవీశాఖ ఏర్పాట్లుచేస్తోంది. ఆనందం, ఆహ్లాదం కోసం ఎమ్యూజ్‌మెంట్ పార్కు రూపుదిద్దుకుంటోంది. చిలకలూరిపేట మేజర్ వద్ద స్నానఘట్టాలు నిర్మించనున్నారు. వైద్యఆరోగ్యశాఖ 9 వైద్యశిబిరాల ఏర్పాట్లలో నిమగ్నమైంది. పోలీసుఅధికారులు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు.


దేవస్థానం వద్ద క్యూ లైన్‌ల నిర్మాణం


కొండ దిగువున తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ పనులు


లడ్డూ ప్రసాదం తయారీ

ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

ఏకాదశి బుధవారం నుంచి తిరునాళ్ళ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. కోటయ్య స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించనున్నారు. మూల విరాట్ అభిషేకాలకు భక్తులను అనుమతించడంలేదు. అభిషేక మండపంలో స్వామికి అభిషేకాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అభిషేకం టికెట్ రూ.500కి ఇరువురిని అనుమతిస్తారు. ప్రత్యేక దర్శనం రూ.100, శీఘ్ర దర్శనం రూ.200, ఉచితదర్శనం వేర్వేరు క్యూలైన్‌లనుఏర్పాటుచేశారు

వీఐపీ పాసులను నియంత్రించేనా ?

తిరునాళ్ళకు వీఐపీల తాకిడి ఏటా భారీగా ఉంటోంది. స్వామిదర్శనం కోసం గత ఏడాది అధికార పార్టీ నేతలు దాదాపు 10వేల వీఐపీ పాసులను పంపిణీ చేశారు. దీంతో భక్తులు ఇక్కట్లకు గురయ్యారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉం చుకొని పాసులను నియంత్రించాలి. ఈ ఏడాది కూడా ఇబ్బడిముబ్బడిగా పాసులు పంపిణీ చేయనున్నారన్న ప్రచారం జరుగుతోంది.

క్వారీ తిరునాళ్లకు ఏర్పాట్లు

చేబ్రోలు, మార్చి 5: క్వారీ బాలకోటేశ్వరస్వామి తిరునాళ్లను పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ అన్నారు. మంగళవారం క్వారీ బాలకోటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చిన జిల్లా ఎస్పీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయం వద్ద అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలు నిషేధం అన్నారు. గుంటూరు, తెనాలి, ప్రధాన రహదారిపై ఆలయం ఉన్నందున ట్రాఫిక్ క్రమబద్ధీకరణను చేపట్టాలని ఆదేశించారు. పార్కింగ్, భక్తుల క్యూలైన్‌లను ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెనాలి డీఎస్పీ రమేష్, పొన్నూరు రూరల్ సీఐ వై.కోటేశ్వరరావు, ఎస్ఐ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


క్వారీ దేవాలయం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

సమష్టిగా కృషి చేయాలి : కలెక్టర్ శివశంకర్


సమావేశంలో కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవి శంకర్‌రెడ్డి

తిరునాళ్ల విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టి కృషిచేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. కోటప్పకొండ దేవస్థానం వద్ద జిల్లా అధికారులతో ఉత్సవాల నిర్వహణపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. మంచినీరు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రశాంతంగా స్వామిని దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వివిధ శాఖలకు సిబ్బంది సుమారు 5000మంది వరకు విధులు నిర్వహిస్తారన్నారు.

బందోబస్తుకు 3 వేల మంది పోలీసులు

ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్‌సిబ్బంది 3000మంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్ నిధులు విడుదల చేయడం ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జేఎన్‌టీయూ కళాశాల రోడ్డును తిరుగు ప్రయాణానికి ఉపయోగించుకోవాలని, ప్రభలు ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే వాటి స్థానాల్లో చేరుకునేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలినడకన వెళ్లే భక్తులకు మెట్లమార్గం సులువైందని ఘాట్‌రోడ్డులో అనుమతిలేదని తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గతంలోకంటే మెరుగ్గా ఉత్సవాల ఏర్పాట్లు చేశామన్నారు. ప్రధానంగా ఘాట్‌రోడ్‌లో ట్రాఫిక్‌సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవలన్నారు. యలమందల, పెట్లూరివారిపాలెం రోడ్లను వన్‌వే ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు. ఐదు లక్షల వాటర్ ప్యాకెట్లు రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు చేస్తున్నామన్నారు. వీఐపీలు నాలుగుచక్రాల వాహనాలను కొండ కిందనే పార్కు చేసుకొని వీఐపీల కోసం ఏర్పాటుచేస్తున్న బస్సుల్లో కొండపైకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, రెవెన్యూ అధికారి వినాయకం, రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజ, ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పోరు విజయవంతం


సభలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

గుంటూరు సిటీ, మార్చి 5: గుంటూరు జిల్లాలో బీజేపీ నిర్వహించిన ప్రజాపోరు విజయవంతం అయిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మంగళవారం సాయంత్రం ప్రజాపోరు ముగింపు సందర్భంగావె ంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బహిరంగ సభ నిర్వహించారు. ప్రజా పోరు జిల్లా అధ్యక్షులు మకుటం శివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతూ ప్రజాపోరును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి నమస్కరిస్తున్నన్నారు. ఏరాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బీజేపీ విజయభేరి మోగించటంలో కార్యకర్తలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు సీట్లు గెలుస్తామని జగన్ చెపుతున్నారని అన్నారు. చిలకలూరిపేటలో చెల్లని రూపాయి గుంటూరులో చెల్లుతుందా.. నెల్లూరులో చెల్లని రూపాయి నరసరావుపేటలో చెల్లుతుందా.. అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయటం చూసాం, కానీ జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, వల్లూరు జయప్రకాష్ నారాయణ, రామకృష్ణారెడ్డి, చందు సాంబశివరావు, జూపూడి రంగరాజు, యడ్లపాటి రఘునాదబాబు, శనక్కాయల ఉమాశంకర్, పాతూరి నాగభూషణం, తులసి రామచంద్ర ప్రభు, శనక్కాయల అరుణ, మట్టా ప్రసాదు, ఈదర శ్రీనివాసరెడ్డి, పాటిబండ్ల రామకృష్ణ, స్వరూపరాణి, భీమినేని చంద్రశేఖర్, తోట రామకృష్ణ, పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాస్, జగ్గారపు శ్రీనివాస్, యశ్వంత్, టీవీ రావు, కిలారు దిలీప్, పాలపాటి రవికుమార్, ఆవుల నాగేంద్రయాదవ్, షేక్ రఫీ, కంతేటి బ్రహ్మయ్య, కన్నా రవిదేవరాజ్, దర్శనం శ్రీనివాస్, కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, వైవి సుబ్బారావు, ఉమామహేశ్వరవు, రావూరి నారాయణ, పోతురాజు వెంకట్, అనుమోలు ఏడుకొండలు మరియు గుంటూరు పార్లమెంట్ అసెంబ్లీ కన్వీనర్లు కోకన్వీనర్లు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

జగన్ ఓడితేనే - మన మనుగడ

● పంచాయతీల శిథిలంపై ఇంటింటా ప్రచారం చేయాలి
● ధర్నాలో ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్

గుంటూరు(తూర్పు), మార్చి 5: 'జగన్ ఓడితేనే - మన మనుగడ' అనే నినాదంతో అన్ని పార్టీల సర్పంచులు, ఎంపీ టీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు పని చేయాలని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పిలుపిచ్చారు. ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిధులు, విధులు లేక పంచాయతీలను నిర్వీర్యం చేసిన వైనంపై ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. మరోసారి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పల్లెలు శిథిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో పెద్ది రోజాకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శులు బిర్రు ప్రతాపరెడ్డి, యలవర్తి లక్ష్మి, ఉపాధ్యక్షులు గోగినేని వసుధ, సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, గుంటూరు, చిత్తూరు జిల్లాల సంఘం అధ్యక్షులు కల్లూరు శ్రీనివాస్, చుక్కా ధనుంజయయాదవ్, ఎం.శివశంకర్, హఫీజ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న సర్పంచ్‌లు

పోలీసుల అనుచిత ప్రవర్తన

ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడానికి బయలుదేరిన సర్పంచ్‌లపై నగరపాలెం పోలీసులు అనుచితంగా ప్రవర్తించారు. అందరికీ అనుమతి లేదని ఇద్దరు లేదా ముగ్గురుని మాత్రమే పంపుతామని పోలీసులు అడ్డుకున్నారు. వారిని తప్పించుకుని కలెక్టరేట్ లోపలికి వచ్చిన సర్పంచ్‌లపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేసి ప్లకార్డులను లాగిపడివేశారు. దీంతో సర్పంచ్‌లు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అదే సమయంలో అడ్డువచ్చిన నాయకులను పోలీసులు పక్కకి తోసివేశారు. దీంతో వారి మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. నగరపాలెం సీఐ నరేష్ జోక్యంతో వివాదం సద్దుమణిగింది.

రూ.8.660 కోట్లను దొంగలించిన జగన్

చెరుకుపల్లి: గ్రామ పంచాయతీలకు అందాల్సిన రూ.8.660కోట్లను సీఎం జగన్ దొంగలించారని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. గూడవల్లిలోని పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షురాలు గోగినేని వసుధ గృహంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ ఏర్పడిన నాటి నుంచి పంచాయతీలకు నిధులు ఇచ్చినట్లే ఇచ్చి లాగేసుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో 12,918 సర్పంచ్‌లు పోరాటాలు చేస్తున్నా పంచాయతీలకు నిధులను అందించడం లేదన్నారు. 2019-23లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సుమారు రూ.35వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించి సొంత పథకాలకు వాడుకుందన్నారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, చిత్తూరు జిల్లా సంఘ అధ్యక్షుడు చుక్కా ధనుంజయులు, కార్యదర్శి యలవర్తి లక్ష్మి, మంత్రిపాలెం సర్పంచ్ మల్లెంపాటి ప్రమీల తదితరులు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

యడ్లపాడు, మార్చి5: ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెనాలి మండలం సంగంజాగర్లమూడి గ్రామానికి చెందిన కాకుమాను శ్రీలక్ష్మి, సాంబశివరావు దంపతుల కుమార్తె వెంకటకోటేశ్వరి(34)ని 12 ఏళ్ళ కిందట ఉప్పరపాలెం గ్రామానికి చెందిన వల్లెపు ఏసుబాబుకు ఇచ్చి వివాహం జరిపించారు. గత కొన్నాళ్ళుగా వెంకటకోటేశ్వరి తలనొప్పితో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి కుటుంబసభ్యులు నిద్రించిన తరువాత ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తెల్లవారుజామున కుటుంబసభ్యులు లేచిచూడగా వెంకటకోటేశ్వరి విగతజీవిగా కనిపించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి కాకుమాను శ్రీలక్ష్మి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరికి జీవితఖైదు

గుంటూరు(లీగల్), మార్చి 5: గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని సాయిటవర్స్ అపార్ట్‌మెంట్‌లో నివశిస్తున్న గర్నేని సుశీలాదేవిని(80) బంగారం, నగదు కోసం హత్య చేసిన ఇద్దరు నిందితులకు గుంటూరు నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రుద్రపాటి శరత్‌బాబు జీవితఖైదు, రూ.1500 చొప్పున జరిమాన విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. బృందావన్ గార్డెన్స్‌లోని అపోలో ఫార్మసీలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న ఫిరంగిపురం, పొనుగుపాడు గ్రామానికి చెందిన కొరివి అశోక్ ఆర్థిక అవసరాల నిమిత్తం అదే గ్రామానికి చెందిన గేరా రాము అనే వ్యక్తిని కలుపుకొని 2015 సెప్టెంబరు 17న రాత్రి ఇరువురు సుశీలాదేవి నివశిస్తున్న ఫ్లాట్‌కు వెళ్లి ఒంటిపై ఉన్న బంగారం, ఇంట్లోని డబ్బు ఇవ్వమని బెదిరించారు. ఆమె అంగీకరించకపోవటంతో నిందితులు ఇరువురు సుశీలాదేవి మొహంపై దిండుపెట్టి, ఊపిరి ఆడకుండా చేయటంతో ఆమె చనిపోయింది. బంగారు గాజులు, రెండు పేటల గొలుసు, రుద్రాక్ష దండ, పగడాల చైను, రెండు జతల చెవిదిద్దులు, నగదు దొంగిలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుల్ని గుర్తించి, అపహరించబడిన బంగారం, నగదు రికవరీ చేశారు. దర్యాప్తు అనంతరం కోర్టులో సీఐ శేషగిరిరావు చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో ఏపీపీ నక్కా శారదామణి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కోర్టులో సాక్షుల్ని ప్రవేశపెట్టటంలో కోర్టు కానిస్టేబుల్ కసిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చొరవ చూపారు.

3 మిలియన్ టన్నుల సరుకు రవాణా

● దశాబ్దం తర్వాత గుంటూరు రైల్వే డివిజన్ రికార్డు


సరుకు రవాణాలో రికార్డుపై అధికారులను అభినందిస్తున్న డీఆర్ఎం రామకృష్ణ

గుంటూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సరుకు రవాణాలో గుంటూరు రైల్వే డివిజన్ సరికొత్త రికార్డుని సాధించింది. పదేళ్ల తర్వాత 3 మిలియన్ టన్నుల సరుకు రవాణాని అధిగమించింది. మరో రెండు రోజుల వ్యవధిలో ఇప్పటివరకు ఉన్న 3.127 మిలియన్ టన్నుల సరుకురవాణా రికార్డుని కూడా అధిగమించ బోతోన్నది. కోవిడ్ తర్వాత గుంటూరు రైల్వే డివిజన్ ఎక్కువగా సరుకు రవాణా పై దృష్టి సారించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 29న అత్యధికంగా 8 గూడ్స్ రేక్‌లను సరుకు రవాణా చేసి ఒకే రోజున రూ.2.65 కోట్ల ఆదాయాన్ని అర్జించింది.

నాలుగేళ్లలో ఐదు రెట్లు పెరగాలి

డివిజన్ ఏర్పడి 2028 ఏప్రిల్ ఒకటో తేదీ నాటికి 25 ఏళ్లు సిల్వర్ జూబ్లీకి చేరుకుంటుంది. ఆ సంవత్సరానికి సరుకు రవాణాని 15 మిలయన్ టన్నులకు చేర్చేందుకు లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతామని డీఆర్ఎం రామకృష్ణ తెలిపారు. తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

జయహో బీసీతో సభతో.. భరోసా

● ఈ సభతో వైసీపీలో ఓటమి భయం
● నగర పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు గల్లా మాధవి


కోవెలమూడి రవీంద్రతో కలిసి ర్యాలీని ప్రారంభిస్తున్న గల్లా మాధవి

గుంటూరు(తూర్పు), మార్చి5: లక్షలాది బీసీ జనసందోహంతో జయప్రదమైన ఈ 'జయహో బీసీ' మహాసభలో అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన బీసీ డిక్లరేషన్, బీసీ బిడ్డ అయిన తనతోపాటు కోట్లాది బీసీ ప్రజానీకంలో కొత్త ఆశలను చిగురింపజేసిందని నగర పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు గల్లా మాధవి అన్నారు. మంగళవారం నాగార్జున యూనివర్సిటీ వద్ద టీడీపీ, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ సభకు గల్లా మాధవి అధ్వర్యంలో, ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్రతో కలసి వేయికి పైగా వివిధ వాహనాలతో చుట్టగుంట నుంచి బయలుదేరి నగరం మధ్యలో సాగి అనంతరం నాగార్జున యూనివర్సిటీ వరకు భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. సభానంతరం, ఆమె మాట్లాడుతూ ఈ జయహో బీసీ సభకు పోటెత్తిన జనసంద్రాన్ని చూస్తే రానున్న ఎన్నికల్లో వైసీపీకి దారుణ ఓటమి ఖాయమని, టీడీపీ-జనసేనకు మహత్తర విజయం ఖరారని స్పష్టమైందన్నారు. రానున్న టీడీపీ-జనసేన ప్రభుత్వంతో తమ జీవితాలు బాగుపడతాయనే విశ్వాసాన్ని బీసీ కుల సహోదరులలో ఈ సభ కల్గించిందన్నారు. బీసీల జీవనభద్రతకు కోటి ఆశలను నింపిన చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్,లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలకు నగర పశ్చిమ నియోజకవర్గ బీసీ సహోదరులందరి తరఫున ఆమె ధన్యవాదాలు తెలిపారు. అలాగే సభ జయప్రదానికి కృషిచేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర, గుంటూరు పార్లమెంటరీ నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్, జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాసయాదవ్, పశ్చిమ నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కార్పొరేటర్లు, ఇతర నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య), మార్చి 5: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహిస్తున్న మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలలో ఐదో తరగతి, జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్, ప్రిన్సిపాల్ బాలశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు మార్చి 31లోగా https://aprs.apcfss.in అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపాలని సూచించారు. 6, 7, 8, తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ విద్యార్థినులకు ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా 5, 6, 7, 8 తరగతుల్లో ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 87126 25039 నంబరులో సంప్రదించాలని సూచించారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,28,440 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 1,20,429 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 1,03,461 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	12000	15500
334	9000	19800	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు.5	11000	18000	తేజ	8000	0500
273	12500	18000	బ్యాడిగి	9500	21500
341	10000	20000	దేవనూరుడీలక్స్	9000	20000
4884	13000	18000	తెల్లకాయలు	5000	12000

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.63 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00



జెండాఊపి జయహో బీసీ బహిరంగసభకు పార్టీశ్రేణులను పంపిస్తున్న నరేంద్రవర్మ

జయహో బీసీ సభకు తరలిన బాపట్ల నాయకులు

బాపట్ల, మార్చి 5 : జయహో బీసీ భారీ బహిరంగసభకు బాపట్ల నియోజకవర్గ బీసీ నాయకులు మంగళవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ర్యాలీగా వెళుతున్న వాహనాలను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ జెండా ఊపి ప్రారంభించారు. బీసీ నాయకులతో కలిసి కార్యక్రమం గురించి వివరించారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు బీసీ డిక్లరేషన్, బీసీలకు రక్షణ చట్టం అమలు గురించి నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు కాజా టోల్‌గేట్ వద్ద జరిగే జయహో బీసీ భారీ బహిరంగ సభకు తరలివెళుతున్నట్లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన నాయకులు కార్యక్రమానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల వెంకటస్వామి, మునేశ్వరరావు, వై.భూపతిరావు, దొప్పలపూడి రాజశేఖర్, కె.రమేష్ బాబు, నాగరాజు, శేఖర్ తదితరులు ఉన్నారు.

● పిట్టలవానిపాలెం, మార్చి 5 : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే బిసి డిక్లరేషన్, బీసీలకు రక్షణ చట్టం అమలు గురించి జరుగుతున్న జయహో బీసీ కార్యక్రమానికి బాపట్లనియోజకవర్గ టీడీపీఇన్‌చార్జి, టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పిలుపుమేరకు మంగళవారం పిట్టలవానిపాలెం మండలంలోని 14 గ్రామపంచాయతీలు నుండి బీసీనాయకులు, మండల బీసీసెల్ అధ్యక్షులు పందరబోయన విష్ణువర్ధన్, మండల మాజీ ఎంపిపి బొలగాని వెంకటసులోచన నారాయణ ఆధ్వర్యంలో 15కార్లలలో అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు, పి.మురళీ, బి.శ్రీనివాసరావు, నిజాంపట్నం నాగరాజు, పమిడి వెంకట రామయ్య, శ్రీదర్ తదితరులు ఉన్నారు.

శివాలయంలో వేగేశన నరేంద్రవర్మ పూజలు

కర్లపాలెం, మార్చి 5 : కర్లపాలెంలో ఉన్న శ్రీగంగా గౌరిసమేత బదరికేదారేశ్వర శివాలయంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ మంగళవారం శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన నరేంద్రవర్మకు శివస్వాములు స్వాగతం పలికి ఆశీస్సులు అందజేశారు. వీరివెంట పిట్ల వసంతరెడ్డి, నక్కల వెంకటస్వామి, జనసేన మండలాధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్రబాబు తదితరులు ఉన్నారు.

సులభంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేయాలి : కలెక్టర్



పోలింగ్ కేంద్రాలపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, మార్చి 5 : ఓటర్లు సులభంగా ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. బాపట్లలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 5 పోలింగ్ కేంద్రాలు, మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలోని 8 పోలింగ్ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల, కళాశాల భవనాలను పరిశీలించి ర్యాంప్ వంటి సౌకర్యాలపై అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. పార్లమెంట్, ఏపీ శాసనసభ 2024 సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని తెలిపారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ చేపట్టామన్నారు. ఒకేప్రాంతంలో 3 లేదా 5 పోలింగ్ కేంద్రాలు మించి ఉంటే పూర్వపు పరిస్థితులను అధికారులు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభావితం చేసిన సంఘటనలను, గత ఓటింగ్ సరళి ఆధారంగా సదరు పోలింగ్ కేంద్రాన్ని మాత్రమే తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించాలన్నారు. అలాంటి కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కొరకు ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలన్నారు. రిజర్వు ఈవీఎంలు, మాక్‌పోలింగ్ ఈవీఎం యంత్రాలను భద్రపర్చటానికి మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనంలో స్ట్రాంగ్‌రూమ్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆ పాఠశాల ఆవరణలోనే 10వ తరగతి స్పాట్ వాల్యూయేషన్ సెంటర్‌లు ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో డీఈవో నారాయణ, మున్సి పల్ కమిషనర్ బి.శ్రీకాంత్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, హౌసింగ్ డీఈ కె.శ్రీనివాసరావు, మున్సిపల్ డీఈ కె.శ్రీనివాసులు, సర్వేయర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆయాలకు వేతనం పెంచి ఇవ్వాలి : శామ్యూల్

బాపట్ల, మార్చి 5 : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు వేతనం పెంచి ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్ చేశారు. ఈవిషయమై మంగళవారం ఆయాలతో కలిసి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. శామ్యూల్ మాట్లాడుతూ ఆయాలు 8 గంటలకు పైగా పాఠశాలలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు. వారు చేస్తున్న పనిని గుర్తించక అతి తక్కువ జీతానికి నియమించటం జరిగిందన్నారు. జీవోనెంబరు 108 ప్రకారం వారికి రూ.11,500 జీతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి ఒక్కరికి గుర్తింపుకార్డులు, పీఎఫ్, ఈఎస్‌ఐ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలన్నారు. కొవిడ్ కాలంలో పెండింగ్‌లో ఉన్న 18 నెలల జీతాల బకాయిలు వెంటనే ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం ఇవ్వాలని చెప్పే ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం రూ.6 వేలు ఇచ్చి ఇబ్బంది పెట్టటం సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జి.సుజాత, చీరాల కన్వీనర్ జొన్నాదుల భారతి, ఎస్‌కే షహీన, ఎస్‌కే కరీ బేగం, కె.జ్యోతి, ఏఐటీయూసీ చీరాల అధ్యక్షుడు ఎ.బాబురావు పాల్గొన్నారు.

చిలుమూరు నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

● మాజీ మంత్రి ఆనందబాబు

కొల్లూరు, మార్చి 5 : చిలుమూరు నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తెలిపారు. కొల్లూరులోని ఎంప్లాయీస్ రిక్రియేషన్ క్లబ్‌లో మంగళవారం టీడీపీ, జనసేన ముఖ్య నాయకులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ, తన ప్రచార ప్రారంభ కార్యక్రమం మొదటి నుంచి అనవాయితీగా చిలుమూరు గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవస్థానం, ఉభయ రామేశ్వర క్షేత్రం నుంచి ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. బుధవారం ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామాల వారీగా ప్రచార కార్యక్రమాల కార్యాచరణ చేయడం జరుగుతుందన్నారు. ఈలోగా టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా స్వచ్ఛందంగా వారి గ్రామాల్లో బృందాలుగా విడిపోయి 50-60 ఇళ్లను ఎంచుకుని గత టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వం జరగని అభివృద్ధి కార్యక్రమాల గురించి వారికి వివరించి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి, ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థికి ఎందుకు ఓటు వేయాలో తెలియజేయాలన్నారు. సమావేశంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, జొన్నలగడ్డ విజయబాబు, టీడీపీ, జనసేన నాయకులు సుంకర రాంబాబు, కోగంటి హరిబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, శిగిలిశెట్టి రాఘవరావు, గొరికపూడి ప్రసాద్, తలశిల పండబ్బాయి, మున్నంగి విజయ్, బుర్రి జగన్, కాసరనేని మోహన్, వెలివల శ్రీరాములు, కొత్తపల్లి మధు, మల్లంపాటి హరిబాబు, గద్దె నాగేశ్వరరావు, ధూళిపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

కుటుంబరావును పరామర్శించిన ఆనందబాబు

అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొందుతున్న టీడీపీ సీనియర్ నాయకుడు వేములపల్లి కుటుంబరావును మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పరామర్శించారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న కుటుంబరావు ఆరోగ్య పరిస్థితిని మంగళవారం ఆనందబాబు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని ఆయన వైద్యులకు సూచించారు. ఆయనతో పాటు నియోజకవర్గ సమన్వయ కర్త ఊసా రాజేష్, జొన్నలగడ్డ విజయబాబు, దివి చంటి పాల్గొన్నారు.

నరేంద్రవర్మకు మద్దతు కోరుతూ నూతన ఓటర్ల నమోదు

బాపట్ల, మార్చి 5 : పట్టణంలోని 6వ వార్డు 55వ పోలింగ్ బూత్ పరిధిలో మంగళవారం మై ఫస్ట్ ఓటు ఫర్ సీబీఎన్ క్యాంపెయన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ కొత్త ఓటర్ల ఎన్‌రోల్ చేశారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు, నరేంద్రవర్మతోనే బాపట్ల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వివరించారు. మొదటిసారిగా ఓటు హక్కు పొందిన యువత తమ ఉజ్వల భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, షేక్ ఎస్.దాని, కూచిపూడి జామవా, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి, పార్లమెంట్ మహిళా కార్యదర్శి ఝాన్సీరాణి, షేక్ నజ్మా, పల్లం జీవన్‌పాల్గొన్నారు.

ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి వందనం : సీడీపీవో

పిట్టలవానిపాలెం, మార్చి 5 : మండలంలోని చందోలు గ్రామ పంచాయతీలోని సైదా స్ట్రీట్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం భేటిబచావో, భేటిపడావో కార్యక్రమం చందోలు అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ పి.అరుణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బాపట్ల సీడీపీవో శైలజ పాల్గొని సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతూ చందోలు సెక్టార్ పరిధిలోని గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం అందజేయాలన్నారు. ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నదీమూల్లాపాలెం అంగన్‌వాడీ కార్యకర్త అతహార్, ఆయా అంగన్‌వాడీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● కర్లపాలెం, మార్చి 5 : కర్లపాలెం జడ్పీ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలలో భాగంగా భేటి బచావో, భేటి పడావో కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, సైన్స్ ఉపాధ్యాయులు ఎం.వీరజ్యోతి, బాలికలకు మహిళా సాధికారిత, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, బాల్యవివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, బాలికల చట్టాలు, హెల్ప్‌లైన్లు గురించి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.భవానిదేవి, ఏఎస్ఎం పద్మావతి, మహిళా పోలీసు సౌందర్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లవర్, ఎలక్ట్రికల్ డెకరేషన్ లైసెన్స్ హక్కులకు వేలం

పిట్టలవానిపాలెం, మార్చి 5 : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం దేవదాయ శాఖ బాపట్ల డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి.శ్యామల పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి, ఆలయ అధ్యక్షులు మోదుగుల బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో కల్యాణ మండపంలో గల ఫ్లవర్ డెకరేషన్, ఎలక్ట్రికల్ డెకరేషన్‌కు సంబంధించి లైసెన్స్ హక్కులు పొందుటకు బహిరంగ వేలంపాట నిర్వహించారు. హెచ్చుపాటదారుడిగా కొండవీటి సుదర్శన రూ.86,500కు వేలం పాటను పాడుకున్నారు. గత సంవత్సరం పాట కన్న ఈ సంవత్సరం రూ.10,500 ఆలయానికి అదనపు ఆదాయం లభించిందని, అదేవిధంగా టెంట్‌హౌస్, వంటసామగ్రికి సంబంధించిన వేలంపాట వాయిదా పడినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రహదార్ల డైరెక్టర్ షేక్ అహ్మద్ హుస్సేన్, కె.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ

కర్లపాలెం, మార్చి 5 : మండలంలోని పేదలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలను మంగళవారం ఎమ్మెల్యే కోన రఘుపతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ రూత్ రాణి, ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయన సీతారామిరెడ్డి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో రాఘవేంద్రనాధ్, సర్పంచ్ లలిత కుమారి, మండల కన్వీనర్ ఏడుకొండలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



యువకుడిని కాపాడిన పోలీసులు, గజ ఈతగాళ్ళు

బాపట్లరూరల్, మార్చి 5 : బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరంలో అలలు తాకిడికి కొట్టుకుపోతున్న ఓ యువకుడిని మంగళవారం పోలీసులు, గజఈతగాళ్ళు రక్షించి ఒడ్డుకు చేర్చారు. వివరాల్లోకి వెళితే చుండూరుకి చెందిన ఆరుగురు యువకులు సముద్రంలో స్నానాలు చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన భారీ అలలకు మామిడి జాన్సన్ కొట్టుకుపోతుండగా పోలీసు సిబ్బంది, గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి యువకుడిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. పోలీసు సిబ్బంది, గజ ఈతగాళ్ళను జిల్లా ఎస్పీ అభినందించారు.

పోలీసు సిబ్బందితో డీఎస్పీ సమావేశం

రేపల్లె, మార్చి 5 : ఎన్నికల విధులు, బాధ్యతలపై డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో డీఎస్పీ మురళీకృష్ణ మంగళవారం సమావేశం నిర్వహించారు. రేపల్లెలోని సీతారామయ్య యోగిని కల్యాణ మండపంలో డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్స్‌తో పాటు హోంగార్డులు సమావేశంలో పాల్గొన్నారు.

పరిశ్రమ నెలకొల్పేందుకు నిర్దిష్ట ప్రణాళిక ఉండాలి

● జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ జనరల్ మేనేజర్ రామకృష్ణ

బాపట్ల, మార్చి 5 : ఒక పరిశ్రమ నెలకొల్పటానికి అవగాహన కలిగి ఉండటంతోపాటు నిర్దిష్టమైన ప్రణాళిక ఉండాలని జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ జనరల్ మేనేజర్ వై.రామకృష్ణ తెలిపారు. బాపట్లలోని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. యంత్రాలు, ఆహార పరిశ్రమలలో రైతులకు, గ్రామీణయువతకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ అధ్యక్షత వహించగా రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రారంభసభలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభ్యమయ్యే ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గవర్నమెంట్ ప్రోగ్రామ్ గురించి తెలుసుకోవాలన్నారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం సబ్సిడీలతో, ఇతరులకు 15 శాతం సబ్సిడీలతో పరిశ్రమలకు అనుమతిస్తారని చెప్పారు. అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ మండలి సహకారంతో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శిక్షణకు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.జెన్నెమ్మ ఉద్యాన పంటలకు విస్తీరణ పథకం కిందసబ్సిడీలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కోల్డ్‌స్టోరేజిలకు కోటి 40 లక్షల రూపాయల రుణాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఆర్‌కేవీవైై పథకం కింద కూరగాయల పందిళ్ళు నిర్మించి మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద 35 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.చంద్రశేఖర్, స్టేట్‌బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అనీల్, డాక్టర్ కేవీఎస్ రామిరెడ్డి, డాక్టర్ బి.రాజకిరణ్, డాక్టర్ కె.కృపావతి, డాక్టర్ కె.విష్ణువర్ధన్, డాక్టర్ జి.రవిబాబు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోవాలి

భట్టిప్రోలు, మార్చి 5 : మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఉచిత విద్యను అభ్యసించడానికి దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.దేవరాజ్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏపీ విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 121సి ప్రకారం 25 శాతం సీట్లు దారిద్రరేఖకు దిగువున ఉన్న పిల్లలకు ఉచితంగా ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేర్చుకోవాల్సి ఉందన్నారు. ఎస్సీలు 10 శాతం, ఎస్టీలు 4 శాతం, బీసీ, మైనార్టీలు 6 శాతం, అనాధలు, విభిన్న ప్రతిభావంతులు, హెచ్‌ఐవి బాధితుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. స్టేట్ సిలబస్, సీబీఎస్ఈ, ఐబీ సిలబస్ బోధించే ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసించడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో మార్చి 14వ తేదీలోపు సమీపంలోని సచివాలయాలు, నెట్ సెంటర్లు, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఏప్రిల్ 2, 2017, మే 31 2018 మధ్య జన్మించినవారు అర్హులన్నారు. వివరాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 14417కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని దేవరాజ్ వివరించారు.

ప్రజా రైతు వ్యతిరేక చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

రేపల్లె, మార్చి 5 : ప్రజా రైతు వ్యతిరేక చట్టాన్ని తక్షణమే బేషరతుగా రద్దు చేయాలని సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు అన్నారు. న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 57వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో న్యాయవాదులు పి.ప్రసాద్, పి.నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసమూర్తి, ఎస్.శ్రీనివాసరావు ఉన్నారు. ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాలు, ప్రజల పట్ల వ్యతిరేక ధోరణితో వ్యవహరిస్తే రానున్న ఎన్నికలో ప్రజలే సరైన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆళ్ళ సూరిబాబు, ఆరేపల్లి కొండలరావు, కేసన జగదీష్, మునిపల్లి సుబ్బయ్య, కె.సుబ్బారావు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

రేపల్లె, మార్చి 5 : రక్తదానాన్ని చేసి ప్రాణదాతలు కావాలని బాపట్ల జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. నిజాంపట్నం గ్రామంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మీరు అందించే రక్తం దోహదపడుతుందన్నారు. స్థానిక ఎంపీటీసీ మోపిదేవి వెంకట హరనాథబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రెడ్‌క్రాస్‌ద్వారా ఎంతోమందికి రక్తదానాన్ని అందించి ఆదర్శంగా నిలిచిందన్నారు. రక్తదాన శిబిరంలో 24 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో నిజాంపట్నం రెడ్‌క్రాస్ చైర్మన్ గౌరీశంకర్, రెడ్‌కాస్ సభ్యులు కరిముల్లా, జాయింట్ సెక్రటరీ డి.బసవరాజు పాల్గొన్నారు.

బాల్య వివాహాల వల్లే కలిగే అనర్థాలపై అవగాహన

కొల్లూరు, మార్చి 5 : బాల్య వివాహాల వల్లే కలిగే అనర్థాలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కొల్లూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు పాల్గొని మాట్లాడుతూ, యుక్త వయసు రాకుండా బాల్య వివాహాలు చేయరాదని, తల్లిదండ్రులు బాల్య వివాహాలు తలపెడితే బాలికలే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉషాకుమారి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, నగరాజకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

ఇంటర్ ఇంగ్లీష్ పరీక్షకు ఐదుగురు గైర్హాజరు

వేమూరు మార్చి 5 : వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ సెకండియర్ పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన ఇంగ్లీషు పరీక్షకు 306 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా 301 మంది హాజరయ్యారు. ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నాపత్రంలో పలు చోట్ల స్పెల్లింగ్ మిస్టేక్స్ దొర్లినట్లు విద్యార్థులు తెలిపారు. ఉదయం 11.15 నుంచి 12గంటల వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు పరీక్షా కేంద్రంపై నిఘా వేశారు.

పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్

బాపట్ల, మార్చి 5 : మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బి.శ్రీకాంత్ మంగళవారం 34వ వార్డు జగన్నాధపురం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజిలలో పూడిక తొలిగించటంతోపాటు చెత్తా, చెదారం నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచే విధంగా కార్మికులు పని చేయాలని సూచించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకొని సిబ్బంది పని తీరును తెలుసుకున్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి చేసింది టీడీపీనే

● ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్

● సభకు భారీగా తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్ళు

రేపల్లె, మార్చి 5 : బీసీల అభ్యున్నతికి మొదటి నుంచి టీడీపీనే కృషి చేసిందని ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన జయహో బీసీ గర్జన సభకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు తమ్ముళ్ళు భారీగా తరలివెళ్ళారు. రేపల్లె ప్రాంతం నుంచి 150 కార్లుతో భారీ ర్యాలీగా సభకు తరలివెళ్ళారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు నుంచి బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా సముచితస్థానం కల్పించి గౌరవించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేశారన్నారు. రాజకీయ రంగంలో సముచిత స్థానం కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీ కులాలు టీడీపీ ప్రభుత్వానికి అండగా ఉండి గెలుపునకు కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, బాపట్ల జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి తాతా ఏడుకొండలు, దండుప్రోలు వెంకటేశ్వరరావు, జీవీ నాగేశ్వరరావు, కొపనాతి రాజశేఖర్, బొర్రా సురేంద్ర, యరగళ్ళ శ్రీనివాసరావు, తంగిళ్ళమూడి సాయిబాబు, తాడిపర్తి సాయిబాబు, పంతాని సాయికుమార్, దాసరి మునిసుబ్బారావు, సూరగాని సోములు, గోగినేని పట్టాభిరామారావు, మోకా సముద్రాలు పాల్గొన్నారు.



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్

జగన్‌ను గద్దెదించేందుకు సిద్ధం కావాలి

● టీడీపీ మండల అధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు

రేపల్లె, మార్చి 5 : రానున్న ఎన్నికల్లో జగన్‌ను గద్దెదించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా సిద్ధం కావాలని టీడీపీ మండల అధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు అన్నారు. మండలంలోని నల్లూరు గ్రామంలో మంగళవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. తీరప్రాంతంలో ఒక్క రోడ్డుపైన పార మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు తొట్టెంపూడి సుభాష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేపల్లె సురేష్, వడ్డి లక్ష్మోజీ, వెంకయ్య, బ్రహ్మేణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు కఠినతరం చేసిన కమిషన్

● నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడు



వసంతరాయుడు

వేమూరు మార్చి 5 : రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనలను ఈసారి కఠినతరం చేసినట్లు వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎస్.ఎస్.వి.వసంతరాయుడు అన్నారు. ఆయన మంగళవారం వేమూరు తహసీల్దార్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నోటిఫికేషన్ విడుదల కాకముందే కమిషన్ ముందస్తుగా ప్రత్యేక చర్యలను తీసుకోవడం జరిగింది. తద్వారా ఎన్నికలను పకడ్బందీ వ్యూహంతో నిర్వహించేందుకు సమాయత్తమైనట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 89 గ్రామాల్లో గుర్తించిన పోలింగ్ కేంద్రాలను తాను స్వయంగా పరిశీలించానని వాటిలో ఎనిమిది కేంద్రాలకు మంచినీటి వసరులు, ఐదు కేంద్రాలకు మరుగుదొడ్ల ఏర్పాటు లేవన్నారు. ఆ కేంద్రాల వద్ద వసరులకు సంబంధించిన తాత్కాలిక వసతులను ఏర్పాటు చేసే విధంగా మండల స్థాయి అధికారులను ఆదేశించామన్నారు. ముఖ్యంగా కొన్ని లంక గ్రామాల్లో కేంద్రాల వద్ద ఎలాంటి వసతులు లేవని వాటి వద్ద కూడా తాత్కాలిక వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. 700మంది ఓటర్లు పలు సమస్యలపై దరఖాస్తు చేశారని వాటిని పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఐదు మండలాల పరిదిలోని తహశీల్దార్లకు ప్రత్యేక శిక్షణ ద్వారా ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో స్థానిక రెవెన్యూ పంచాయితీరాజ్ అధికారులతో పాటు బిఎల్వోలు, విద్యావంతులతో కమిటీలు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించేందుకు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 85సంవత్సరాలు దాటిన వారు పోలింగ్ కేంద్రం దాకా రాలేని పరిస్థితుల్లో ఉన్నట్లయితే అలాంటి వారు ఇంటి నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. సమావేశంలో ఐదు మండలాల తహసీల్దార్లు హాజరయ్యారు.

నేడు టీడీపీలో చేరనున్న వేమూరి మురళీకృష్ణ

● 150 మంది కార్యకర్తలో ఆనందబాబు సమక్షంలో చేరిక



మురళీకృష్ణ

వేమూరు మార్చి 5 : వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పని చేసిన వేమూరుకు చెందిన వేమూరి మురళీకృష్ణ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. బుధవారం వేమూరు ఎన్టీఆర్ పుర వేదిక వద్ద జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన 150 మంది వైసీపీ కార్యకర్తలతో పచ్చ జెండా కప్పుకోనున్నారు. బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు హాజరుకానున్నారు. ఆయన సమక్షంలో మురళీకృష్ణ పార్టీలో చేరతారు. బుధవారం సాయంత్రం 3.30 గంటలకు జంపని నుంచి నాదెండ్ల సురేష్‌బాబు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులతో ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఐదు గంటలకు ఎన్టీఆర్ పుర వేదికపై జరిగే కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ విభాగాలకు చెందిన రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సభలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు ప్రసంగిస్తారని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కొల్లూరు, మార్చి 5 : అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. మంగళవారం ప్రజా సంఘాల కార్యాలయంలో సీఐటీయూ, యూటీఎఫ్ ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ధూళిపాళ్ల రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మణిపూర్ ఘటనతో దేశంలో మహిళాలంతా ఏకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం కొల్లూరు పీహెచ్‌సీ వైద్యురాలు సంధ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, నగరాజకుమారి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఆదిలక్ష్మి, ధనమణి, పారిశుధ్య కార్మికురాలు విజయలను రమాదేవి తదితరులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, బొనిగల అగస్టిన్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

టీటీడీ ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం

భట్టిప్రోలు, మార్చి 5 : మండలంలోని సూరేపల్లి పంచాయితీ శివారు తాతా వారిపాలెం గ్రామంలో టీటీడీ ధార్మిక కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమైనట్లు టీటీడీ ప్రోగ్రాం ఆఫీసర్ ఈ అమ్మడు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు టీటీడీ ధార్మిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. దేవాలయాల్లో భజన సంకీర్తనలు, ఉపన్యాస కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఈనెల 8న లక్ష్మీ అమ్మవారికి మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తామన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని పూజించి సేవించడం వల్లన సకల శుభాలు కలుగుతాయని ఆమె తెలిపారు. స్థానిక భజన భక్త బృందం ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, వాకా గోవర్ధన, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి

» గ్రామాలలో పోలీసు సిబ్బంది పర్యటన


బల్లికురవలో మాట్లాడుతున్న సీఐ నరసింహారావు, ఎస్ఐ నాగశివారెడ్డి

బల్లికురవ, మార్చి 5: రానున్న సార్వత్రిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు సంతమాగులూరు సర్కిల్ సీఐ నరసింహారావు తెలిపారు. మంగళవారం బల్లికురవ కూడలిలో యువకులతో సీఐ నరసింహారావు, ఎస్ఐ నాగశివారెడ్డి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి అల్లర్లకు పాల్పడొద్దని చెప్పారు. గ్రామాలలో మద్యం అమ్మకాలు చేపడితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రతిరోజు పోలీసులు గ్రామాలలో పర్యటిస్తున్నారని తెలిపారు. ఏవైన సమస్యలు ఉంటే వారికి తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. గ్రామాలకు పోలీసు సిబ్బందిని ఏర్పాటుచేసి ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. కొత్త వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తుంటే అప్రమత్తంగా ఉండాలన్నారు. చోరీలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

ముడిరాయి లారీ బోల్తా.. పది గొర్రెలు మృతి


బ్రేకులు ఫెయిలై బోల్తాపడిన గ్రానైట్ ముడిరాయి లారీ

బల్లికురవ, మార్చి 5: మండలంలోని ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాల ముందు గ్రానైట్ ముడిరాయి లారీ బ్రేకులు ఫెయిలై గొర్రెల మందపైకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పది గొర్రెల వరకు అక్కడికక్కడే మృతి చెందాయి. అందిన సమాచారం మేరకు.. సంతమాగులూరు మండలం గురిజేపల్లి నుంచి ఉప్పుమాగు లూరు గ్రామ పరిధిలో ఉన్న గ్రానైట్ ఫ్యాక్టరీలకు ముడిరాయిని తీసుకువస్తున్న ట్రాలీ లారీ ఉన్నత పాఠశాల వద్దకు వచ్చేసరికి బ్రేకుల్ ఫెయిలయ్యాయి. దీంతో వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న సూరేపల్లి మల్లికార్జునకు చెందిన గొర్రెల మందపైకి దూసుకెళ్లింది. ఈక్రమంలో పది గొర్రెలు మృతి చెందగా, లారీ రోడ్డు మార్జిన్‌లో పడిపోయింది. ఈప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే లారీకి సంబంధించిన యజమానులు వచ్చి డ్రైవర్‌ను వైద్యశాలకు తరలించి, గొర్రెల యజమానులకు నష్టపరిహారం అందించే చర్యలు చేపట్టారు.

నారీశక్తి వందన్‌యాత్ర ర్యాలీ


నారీశక్తి వందన్ యాత్రలో బీజేపీ నేతలు

అద్దంకి, మార్చి 5: నారీశక్తి వందన్‌యాత్ర ర్యాలీని మంగళవారం అద్దంకి పట్టణంలో నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నారీశక్తి వందన్ జిల్లా ఇన్‌చార్జ్ సాధినేని, బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ పులి వెంకట కృష్ణారెడ్డి, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావిపాటి కాశీదేవి, రామకృష్ణ, కాలేషాబాబు, విరాట్, శ్రీనివాసరావు, విష్ణువర్ధన్, వెంకటేశ్వర్లు, భావనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య నమస్కారాలతో సంకల్ప బలం

ఒంగోలు(కల్చరల్), మార్చి 5 : సూర్య నమస్కారాల సాధన ద్వారా విద్యార్థులలో సంకల్ప బలం పెరిగి వారి భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి డీ సుభద్ర అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా సూర్య వందనం కార్యక్రమంలో మంగళవారం ఆమె పాల్గొని విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. హెచ్‌సీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈవో సుభద్ర మాట్లాడుతూ సూర్య నమస్కారాలు శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక శక్తిని కూడా ఇస్తాయని, నిరంతరం వాటి సాధన వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. పతంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత్ టాలెంట్ వరల్డ్ రికార్డ్, లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం త్రోవగుంట, ఉలిచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

నైపుణ్య శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 5 : నైపుణ్య శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని యువత నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను మంగళవారం ముఖ్యమంత్రి విశాఖపట్నం నుంచి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఐటీఐ బాలుర, బాలికల కళాశాల ప్రాంగణంలో నిర్మించిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌డీఈ ఏడీ శ్రీను, హెచ్‌ఆర్‌అండ్ ఎంఐఎస్‌ఈ శ్రీనివాసాచారి, ప్లేస్‌మెంట్ అధికారి ఈజ్‌బాషా, నాన్ టెక్నికల్ ఆఫీసర్ సాయి ప్రణీత్, కో ఆర్డినేటర్లు అనూష, విద్యాసాగర్, రెహమాన్, రమేష్, నాగేశ్వరరావు, ప్రభుత్వ బాలుర, బాలికల ప్రిన్సిపాల్స్ పీ భాస్కర్‌బాబు, ఉమామహేశ్వరదేవి ఉన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

ఒంగోలు(విద్య), మార్చి 5: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయంలో మహిళా అధ్యాపకులు, అధ్యాపకేతరులకు, బాలికలకు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈపోటీలను ఏకేయూ వైస్ చాన్స్‌లర్ మారెడ్డి అంజిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఎంతగానో పెంచుతాయన్నారు. వ్యక్తిలోని ఒత్తిడిని కూడా తగ్గించేందుకు దోహదపడుతుందన్నారు. అనంతరం మ్యూజికల్ చైర్, షాట్‌పుట్, లెమన్ అండ్ స్పూన్, టెన్నికాయిట్ వంటి ఆటలను నిర్వహించారు. బాలికలకు పాటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈనెల 7న జరిగే మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ బి.హరిబాబు, ప్రిన్సిపాల్ జి.రాజమోహన్, డాక్టర్ అంచుల భారతిదేవి, డాక్టర్ నిర్మలామణి, డాక్టర్ఐ దేవీ వరప్రసాద్ ఉన్నారు.

అద్దంకిలో నిలిచిన మంచినీటి సరఫరా

అద్దంకి, మార్చి 5: అద్దంకి పట్టణంలో మంచినీటి సరఫరా నిలిచిపోయింది. పట్టణానికి మంచినీటి సరఫరా చేసేందుకు గుండ్లకమ్మ నదిలో ఊటబావుల నుంచి ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు నీటిని పంపింగ్ చేసి విడుదల చేస్తుంటారు. గతంలో మూడు ఓవర్ హెడ్ ట్యాంక్‌లు ఉండగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరి కులేందుకు సిద్ధంగా ఉండటంతో నీటి పంపింగ్ నిలిపి వేశారు. దీంతో రామ్‌నగర్, కాకానిపాలెం లలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నుంచి పట్టణంలోని అన్ని ప్రాంతాలకు నీటి విడుదల జరుగుతుంది.

సోమవారం రాత్రి గుండ్లకమ్మ నది లోని ఊటబావుల వద్ద నుంచి రామ్‌నగర్ ట్యాంక్‌కు నీటిని పంపింగ్ చేసే మోటార్ మరమ్మతులకు గురైంది. దీంతో నీటి పంపింగ్ జరగలేదు. మంగళవారం ఉదయం నుంచి అద్దంకి పట్టణంలో సుమారు సగభాగానికి నీటి సరఫరా నిలిచిపోయింది. మంగళవారం మధ్యాహ్నానికి మోటార్ ఊడదీసి షెడ్ తరలించటం మాత్రమే చేశారు. మరమ్మతులకు కనీసం రెండు రోజులు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో రెండు రోజుల పాటు సగం పట్టణానికి నీటి సరఫరా జరిగే అవకాశం లేదు. తరచూ మోటార్లు మరమ్మతులకు గురవుతున్నా స్పేర్ మోటార్ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించటం పై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

వేసవి ప్రారంభం కావటంతో నీటి అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉండటంతో పాటు మోటార్‌లు కూడా మరిన్ని ఎక్కువ సార్లు మరమ్మతులకు గురయ్యే అవకాశం ఉందని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పేర్ మోటార్ అందుబాటులో ఉంచితే కొంతమేర సమస్యకు పరిష్కారం లభిస్తుందని పలువురు సూచిస్తున్నారు.

తిరునాళ్లకు ముందస్తు చర్యలు చేపట్టాలి

» ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాజకీయాలకతీతంగా విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసుకోవాలి

» అన్నిశాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

» ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి


తిరుణాళ్ల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

అద్దంకి, మార్చి 5: శింగరకొండ తిరుణాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి అన్నారు. శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి వార్ల 69వ వార్షిక తిరుణాళ్ల ఉత్సవాలు ఈనెల 23 నుంచి 25 వరకు జరగనున్నాయి. ఈనేపథ్యంలో పలుశాఖల అధికారులతో మంగళవారం శింగరకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ త్వరలో మరోసారి జరిగే కోఆర్డినేషన్ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పక్కా ప్రణాళికతో హాజరుకావాలన్నారు. భక్తులకు త్వరితగతిన స్వామి వార్ల దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. చెత్త తొలగింపులో అలసత్వం వహిస్తే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ మాట్లాడుతూ తిరుణాళ్ల నాటికి ఎన్నికల కోడ్ అమలు ఉంటున్నందున రాజకీయాలకతీతంగా తిరుణాళ్లకు విద్యుత్ ప్రభలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల జెండాలు ఏర్పాటు చేయరాదన్నారు. బాణసంచాలు కాల్చేందుకు, అనుమతికి మించి మైక్‌లు ఏర్పాటును సహించేది లేదన్నారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు దేవాలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

సమావేశంలో శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈవో కోటిరెడ్డి, తహసీల్దార్ మహబూబ్ సుభాని, సీఐ కృష్ణయ్య, విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, డీఈ సత్యనారాయణ, ఏఈ శివప్రసాద్, ఆర్టీసీ డీఎం రామ్మోహనరావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

జయహో బీసీ సభకు తరలివెళ్లిన శ్రేణులు


జయహో బీసీ సభకు వెళ్తున్న అద్దంకి మండల, పట్టణ నేతలు

అద్దంకి, మార్చి 5: జయహో బీసీ సభకు అద్దంకి పట్టణ, మండల బీసీ నేతలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. స్థానిక పోతురాజుగండి వద్ద టీడీపీ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన వాహనాలకు టీడీపీ నేత కామేపల్లి బ్రహ్మనాయుడు జెండా ఊపారు. బీసీ సభకు తరలివెళ్ళినవారిలో టీడీపీ అద్దంకి మండల అధ్యక్షుడు కఠారి నాగేశ్వరరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు యర్రాకుల రామాంజనేయులు, బచ్చల వాసు, కొటికలపూడి మౌలాలి, జిలాని మాబు, రసూల్ శ్రీను, మొహిద్దీన్‌వలి, సుబ్బారావు, రావులపల్లి వెంకటరావు, పాపారావు, తదితరులు ఉన్నారు.


చీరాల: జయహో బీసీ సభకు తరలివెళుతున్న టీడీపీ శ్రేణులు


పర్చూరు: బీసీ సభకు తరలివెళుతున్న కార్యకర్తలు

చీరాల: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాయం ఎదురు మంగళవారం టీడీపీ, జనసేపార్టీలు ఉమ్మడిగా చేపట్టిన జయహో బీసీ మహాసభకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనాల్లో కొండయ్యతో కలసి వెళ్లారు.

ఇంకొల్లు: జయహో బీసీ సదస్సుకు ఇంకొల్లు మండలం నుంచి భారీగా నేతలు తరలివెళ్లారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మండలం నుంచి 15 వాహనాలలో తరలివెళ్లారు. నాయకులు జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమలో టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, వలేరు మార్క్, వీరగంధం ఆంజనేయులు, గుంజి వెంకట్రావు, బోడెంపూడి సుబ్బారావు, సాంబయ్య నాగయ్య, రాంబాబు, కరి వీరాంజనేయులు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం: జయహో బీసీ సభకు మండల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మంగళవారం తరలివెళ్లారు. మండల పరిధిలోని సంతరావూరు, గొనసపూడి, కడవకుదురు, చినగంజాం, పల్లెపాలెం, మోటుపల్లి, పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లోని బీసీ నేతలు జయహో బీసీ సభకు వెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు నక్కల వీరరాఘవులు, వాటుపల్లి ఏడుకొండలు, వడ్లమూడి వెంకయ్య, ఎన్‌వీ నారాయణ, దండుప్రోలు తిరుపతిరావు, గొల్లపోతు వెంకటేశ్వర్లు, అతిన సురేష్, కొత్తగర్ల అశోక్, పోకల అంజయ్య, పాలడుగు రవి, కొక్కిలిగడ్డ రామాంజనేయులు, తదితరులు తరలివెళ్లారు.

మార్టూరు: మండలంలోని వివిధ గ్రామాలనుంచి టీడీపీ శ్రేణులు పలు వాహనాలలో జయహో బీసీ సభకు తరలి వెళ్లారు. వలపర్ల, నాగరాజుపల్లి, మార్టూరు, జొన్నతాళి, కోలలపూడి, ద్రోణాదుల తదితర గ్రామాల నుండి వాహనాలలో కార్యకర్తలు వెళ్లారు. మార్టూరులో పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి తరలి వెళ్లారు. అలాగే, యద్దనపూడి మండలంలోని పలుగ్రామాల నుంచి కార్యకర్తలు వాహనాలలో తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కోయ సతీష్, రావి పాటి సీతయ్య, బోయపాటి సాంబయ్య తదితరుల పర్యవేక్షణలో కార్యకర్తలు వాహనాలలో వెళ్లారు.

పంగులూరు: మండలంలోని పలుగ్రామాల నుంచి బీసీ నేతలు, కార్యకర్తలు మంగళవారం జయహో బీసీ సదస్సుకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ముప్పవరం నుంచి బయలుదేరిన ర్యాలీని టీడీపీ మండల నేత కుక్కపల్లి ఏడుకొండలు స్థానిక నేతలతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు పునాది వేశారని గౌడ సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దాసరి హనుమంతరావు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ, జనసేన కూటమి గెలుపునకు తామంతా కృషిచేస్తామని చెప్పారు.

పర్చూరు: తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారత కమిటీ ఆధ్వర్యంలో గుంటూరులోని ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం సమీప ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జయహో బీసీ సభకు పర్చూరు నియోజవర్గం నుండి తెలుగు తమ్ముళ్ళు, జనసైనికులు భారీగా తరలివెళ్ళారు. ప్రత్యేక వాహనాలు ఏర్పాటుచేసుకొని సభకు తరలివెళ్ళి బీసీ ఐక్యతను చాటారు.

స్వచ్ఛందంగా స్పందించారు..

» రోడ్లను కమ్మేసిన చిల్లచెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగింపు


పర్చూరు - యద్దనపూడి రోడ్లు మార్జిన్‌లో చిల్లచెట్లు, ముళ్ళపొదల తొలగింపు

పర్చూరు, మార్చి 5: ఓవైపు రహదారి అధ్వానం, మరోవైపు రోడ్డును కమ్మేసిన చిల్లచెట్లు, ముళ్ళ పొదలతో తరచూ వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కాని పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రమాదాల బారిన పడి ప్రజలు మత్యువాత పడుతుండటంతో యద్దనపూడి మండలం జాగర్లమూడికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దూళ్లిపల్లి వెంకటస్వామి స్పందించారు. తన సొంత నిధులు వెచ్చించి, రహదారిని కమ్మేసిన చిల్లచెట్లు, ముళ్ళపొదలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు పట్టించుకోకపోయినా స్వచ్ఛందంగా ముళ్లచెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టడంతో ప్రజలు హర్షం చేస్తున్నారు. ఇదే రహదారిలో గడిచిన నెల వ్యవధిలో ఇద్దరు మృతి చెందారు.

పర్చూరు - యద్దనపూడి ఆర్ అండ్‌బీ రోడ్డును చిల్లచెట్లు కమ్మేయటంతో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేక ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదే ఆర్‌అండ్‌బీ రోడ్డులో రెండు నెలల క్రితం పర్చూరు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించుకొని తిరిగి ఇంటికి వెళుతున్న పూజారి పర్చూరు నుండి జాగర్లమూడి వెళ్ళే రహదారిలో ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రధాన రోడ్డును కమ్మేసిన చిల్లచెట్లను తొలగించటంతో పాటు గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

» బాపట్ల ఆర్డీవో రవీందర్


మాట్లాడుతున్న ఆర్‌డీవో రవీందర్

పర్చూరు, మార్చి 5: ఎన్నికలను పారదర్శకంగా ఎలాంటి వివాదాలు, విద్వేషాలకు తావులేకుండా నిర్వహించాలని బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జి.రవీందర్ అన్నారు. అందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై ఆర్‌డీవో అధ్యక్షత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా హాజరైన ప్రతినిధులకు నామినేషన్ల ప్రక్రియ గురించి, వివిధ యాప్‌ల పని పద్ధతుల గురించి పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి కె.వెంకటేశ్వర్లు వివరించారు. ఎన్నికల నిర్వహణకు నియమించిన సెక్టార్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అధికారులు, వ్యయ పరిశీలకులు, వివిధ టీం పోలీస్ అధికారులకు సహకారం అందించాలని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించటమే ధ్యేయంగా కమిటీలలోని అధికారులు, పోలీసులు పనిచేయాలన్నారు. ఎలాంటి అసాంఘిక చర్యలకు తావులేకుండా ఎన్నికలను నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో ఏఈఆర్‌వోలు సీహెచ్ సుబ్బయ్య, కె.సంధ్యశ్రీ, వై.నాగరాజు, మెహర్‌బాబు, ప్రమీల, ఎం.ఫణీంద్ర, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ వి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా వెలగని వీధి దీపాలు

» ఇబ్బందులు పడుతున్న ప్రజలు


కొత్తపేట పంచాయతీ ప్రసాదనగరంలో వెలగని వీధిదీపం

చీరాల, మార్చి 5: చీరాల నియోజకవర్గంలోని పంచాయితీలలో వీధి దీపాలు సక్రమంగా వెలగటం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకర్గంలో చీరాల, వేటపాలెం మండ లాల పరిధిలో 24 పంచాయతీలు ఉన్నాయి. వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీకి మాత్రమే సర్పంచ్, వార్డు సభ్యుల పాలకవర్గం ఉంది. మిగిలిన 23 పంచాయతీలకు గతంలో కొన్ని కారణాలతో కొన్ని గ్రామాల ప్రజలు కోర్టును ఆశ్రయించటంతో ఎన్నికలు ఆగాయి. దీంతో పాలకవర్గాలు లేవు. అధికారులే బాధ్యతలను నిర్వహిస్తున్నారు. 35కు పైగా గ్రామాలు ఉన్నాయి. ఇవి కాక కరకట్టలపై జీవించేవారు పలు ప్రాం తాల్లో ఉన్నారు.

ఈనేపథ్యంలో గ్రామాలలో వీధి దీపాలు సక్రమంగా వెలగక ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో శివారు ప్రాంతాలు, కరకట్టలపై జీవనం సాగించేవారికి వీధిదీపాలే వారికి వెలుగు. అవి వెలగకుంటే అంధకారమే. ఇదేమని అడిగిన వారికి నిధుల కొరత అనే సమాధానం వస్తుందని చెప్తున్నారు.


పగలు వెలుగుతున్న వీధి దీపం

ఇదిలాఉంటే కొన్నిచోట్ల పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఒకవైపు నిధుల కొరత అంటూ సక్రమంగా నిర్వహణ చేపట్టక పగలు కూడా వీధి దీపాలు వెలుగుతుంటే ఆ బిల్లులు తడిసిమోపెడు కావా అని ఆయ ప్రాంతాల ప్రజలు మండిపడు తున్నారు. సరైన రీతిలో నిర్వహణ చేపట్టి వీధి దీపాలు ప్రతిరోజు రాత్రివేళల్లో సక్రమంగా వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం


మాట్లాడుతున్న కరణం వెంకటేష్

చీరాల, మార్చి 5: స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వ్యాయామంతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనటం అభినందనీయమని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము చేపడుతున్న కార్యక్రమాలను అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేష్‌కు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ముందున్నాం

వేటపాలెం(చీరాల), మార్చి 5: నియోజకవర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ముందున్నామని, ప్రాధాన్యత క్రమంలో దాదాపు అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నట్టు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్ అన్నారు. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలో గత ఐదేళ్ల కాలంలో రూ.10.13 కోట్లు వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని మంగళవారం వారు ఆవిష్కరించారు. తాజాగా రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన దేశాయిపేట-1 సచివాలయం భవనం, రూ.17.50లక్షల వ్యయంతో నిర్మించిన శ్మశాన ప్రహరీగోడను ప్రారంభించారు.

దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

చీరాల, మార్చి 5: జనాభా దామాషా ప్రకారం రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని, అందులో భాగంగా చీరాల సీటు చేనేతలకు కేటాయించాలని జాతీయ చేనేత ఐక్యవేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. మండలంలోని ఈపురుపాలెంలో మంగళవారం జరిగిన ఐక్యవేదిక సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. సమావేశంలో వేదిక ప్రతినిధులు అండగుండ నారాయణ, మునగాల గిరిధర్, గోలి శివయ్య, మునగపాటి నాగమల్లేశ్వరరావు, పంచల శ్రీనివాసరావు, మాగం మురళి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి పట్ల ఏలూరి సంతాపం

ఇంకొల్లు, మార్చి 5: మండలంలోని హనుమోజిపాలెంకు చెందిన మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బ్రహ్మయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తలిపారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బ్రహ్మయ్య మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

8న మెగా వైద్య శిబిరం

మార్టూరు, మార్చి 5: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8న మండలంలోని ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఉచిత మెగా మహిళా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్యాంపు కార్యాలయం ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రిటెక్ లిమిటెడ్ సంయుక్తంగా విజయవాడకు చెందిన సెంటినీ, హెచ్‌సీజీ హాస్పిటల్ సహకారంతో ఎమ్మెల్యే సాంబశివరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. మార్టూరు ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుస్తకపఠనంతో విజ్ఞానం

పేరాల(చీరాలటౌన్), మార్చి 5: పుస్తక పఠనంతో విజ్ఞానం వస్తుందని పేరాల ఏఆర్ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాల్మన్‌రాజు పేర్కొన్నారు. ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఆర్గనైజేషన్ వారు పాఠశాలకు సుమారు రూ.30 వేలు విలువగల విలువైన పుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ దాతలు పాఠశాలకు విలువైన పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కోట నాగేశ్వరరావు, పవని భానుచంద్రమూర్తి, గాంధీ, రాజేంద్రప్రసాద్, కృష్ణమోహన్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

రామాపురం(చీరాలటౌన్), మార్చి 5: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రామాపురం గ్రామస్థులతో ఎన్నికల నేపథ్యం, నేర నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ గ్రామస్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఏదయినా సమస్య ఉంటే నేరుగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సత్యనారాయణ, ఈపూరుపాలెం ఎస్సై శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల పనిదినాలు కల్పించాలి

సంతమాగులూరు, మార్చి 5: ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి వంద రోజులు పనిదినాలు కల్పించాలని పీడీ బి.అర్జునరావు తెలిపారు. మంగళవారం మండలంలోని వెల్లలచెరువు పంచాయతీలో పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామి కూలీలందరికి కనీస వేతనం రూ.272 పడేవిధంగా పనిచేయాలని అన్నారు. అనంతరం సంతమాగులూరు ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులపై సమీక్షించారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

సంతమాగులూరు, మార్చి 5: వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలల్లోను స్త్రీలు సమున్నత స్థానాల్లో విశేష కృషి చేస్తున్నారని సీడీపీవో డి.సుధ తెలిపారు. మంగళవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాల్యవివాహలపై, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బేటీ బచావో, బేటీ పడావో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దినేష్‌కుమార్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

అద్దంకి, మార్చి 5: వరకట్న వేధింపులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు.. అద్దంకి పట్టణానికి చెందిన విద్యారాణికి ఇంకొల్లు మండలం పావులూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రతాప్‌తో ఐదు సంవత్సరాల క్రితం వివాహమైంది. కట్నం కోసం వేధింపులకు గురి చేస్తుండటంతో విద్యారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

1వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 5 : బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్ట ప్రకారం 2024-25 విద్యా సంవత్సరంలో 1వ తరగతిలో ప్రవేశానికి మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో పేదలు, అనాథలు, దివ్యాంగులు, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు 25శాతం సీట్లు కేటాయించారు. జిల్లాలో మొత్తం 360 ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తారు. ఒంగోలు నగరంలో అత్యధికంగా 81 పాఠశాలల్లో సీట్లు కేటాయిస్తారు. ఈ పాఠశాలలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. ఈనెల 25లోపు ఆశక్తిగల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి. గ్రామ, వార్డు సచివాలయాలు, నెట్ సెంటర్లు, మీ సేవా కేంద్రాలు, మండల విద్యాశాఖాధికారి కార్యాలయాల ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో సుభద్ర కోరారు.

నేడు ఎమ్మెల్యే రవికుమార్ పర్యటన వివరాలు

అద్దంకి, మార్చి 5: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం పలు గ్రామాలలో జరిగే కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ఉదయం 9.30 గంటలకు కశ్యాపురం, 10.30కి రాచపూడి, మధ్యాహ్నం ఒంటి గంటకు మల్లాయపాలెం, సాయంత్రం 6 గంటలకు కల్లంవారిపాలెం, రాత్రి 8.30కి కొరిశపాడు, 9.30 గంటలకు శింగరకొండలోని కమ్మ సత్రంలో జరిగే కార్య క్రమాల్లో ఆయన పాల్గొననున్నారు.